జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

NIZAMABAD EDITION

నిజామాబాద్ శుక్రవారం 28 ఆగస్టు 2026 సంపుటి : 16 సంచిక : 208 పేజీలు : 8 వెల : 1/- RNI No. TELTEL/2010/35558

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



బాల్కొండ

శ్రీ వెంకటేశ్వర పాఠశాల మరియు మదర్ థెరిసా హైస్కూల్ ప్రాంగణాల్లో రక్షాబంధన్ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ రామలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి గారు, నరసింహారెడ్డి గార్ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామలక్ష్మి గారు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో రక్షాబంధన్ పండుగకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమానురాగాలకు, రక్షణ భావనకు ఈ పండుగ నిదర్శనమని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే తోటివారిని గౌరవించడం, సోదరభావాన్ని పెంపొందించుకోవడం అలవర్చుకోవాలని ఆమె సూచించారు. హెడ్ మాస్టర్లు సుబ్బారెడ్డి మరియు నరసింహారెడ్డి మాట్లాడుతూ,విద్యతో పాటు నైతిక విలువలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడమే పాఠశాల ముఖ్య ఉద్దేశమని అన్నారు.పండుగల విశిష్టతను అర్థం చేసుకుని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బాన్సువాడ నియోజకవర్గంలో పలు వివాహ మహోత్సవాలకు హాజరైన బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి.



## నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

కామారెడ్డిని యోజకవర్గంలోని మాచారెడ్డి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్లో నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రభుత్వ అధికారులతో కలిసి అర్హులైన పేద కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా

**మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ...!**

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో దాదాపు 15 సంవత్సరాలుగా అనేక అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు.రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిత్యావసర సరుకుల సబ్సిడీతో పాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలను పొందడంలో పేద కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని పేర్కొన్నారు.





## రహదారి భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలి



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** అక్రమ ధాబాలు,ఆక్రమణలనుతొలగించాలి- రహదారి ప్రమాదాల నివారణకుసమన్వయంతో పనిచేయాలి.జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పటిష్టంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడీఓసీలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ విక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి, అవసరమైన రహదారి భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.

## భీమ్‌గల్ అభివృద్ధిని తొక్కిపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

సీఎం విలాసాలకు వందల కోట్లు,భీంగల్ అభివృద్ధికి నిధులు లేవా

బీఆర్ఎస్ హయాంలో 75% పనులు పూర్తి.. బిల్లులు ఆపి మిగిలిన 25% పనులను పడకేయించిన రేవంత్ సర్కార్

రూ.35 కోట్ల 100 పడకల ఆసుపత్రి, రూ.3.50 కోట్ల మార్కెట్, 12 కోట్ల సిసి/ బిటి రోడ్లు బస్ డిపోను గాలికొదిలేసిన కాంగ్రెస్ పాలకులు

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ 3 నెలల ఎన్నికల హామీ ఏమైంది?.. 6 నెలలైనా ఒక్క రూపాయి రాలేదు

# ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఇందల్వాయిలో గ్రామ సభ

**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) ఆగస్టు 27:** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఓటర్ల జాబితాలో ఉన్న ప్రతి ఓటరు పేరును చదివి వినిపించారు.ఓటర్ల జాబితాలో పేర్లు లేని కొంతమంది ఓటర్లకు సంబంధిత ఆధార పత్రాలు సక్రమంగా లేకపోవడంతో నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. నోటీసులు అందుకున్న వారు తమ నివాస చిరునామాను ధ్రువీకరించే అడ్రస్ ప్రూఫ్, ఇతర అవసరమైన ఆధార పత్రాలను తిరిగి సమర్పించాలని సూచించారు.

ఎవరైనా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోతే, సంబంధిత పత్రాలను సమర్పించి తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని అధికారులు సూచించారు. గ్రామ సభ ద్వారా ఓటర్లకు ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగమణి గంగారం. ఉప సర్పంచ్ శ్రీనివాస్. పంచాయతీ సెక్రెటరీ భరత్. డి ఎల్ ఓ. వీరయ్య. బాలకిషన్. కారోబార్ పోచయ్య. నవీన్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు బైరవి రవి.అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, ఓటర్లు పాల్గొన్నారు.





## గడ్కోల్ ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగంగా ప్రత్యేక గ్రామసభ

**సిరికొండ ( ప్రజా జ్యోతి ) 27** సిరికొండ మండల కేంద్రంలోని గడ్కోల్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు గ్రామంలోని ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరు పేర్లు చదివి వినిపించారు ఓటర్ జాబితాలలో ఓటర్ల పేర్లు లేకపోతే సంబంధిత పత్రాలు సమర్పించి తమ పేర్లు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని అధికారులు సూచించారు ఓటర్ లిస్టులో పేరులు తప్పులు గా ఉంటే నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆ నోటీసులను మళ్లీ గ్రామపంచాయతీలో సమర్పిస్తే ఓటర్ లిస్టులో పేరు సరైన పేరు వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సండలత శంకర్, ఉప సర్పంచ్ సంపత్ రెడ్డి, గ్రామ పరిపాలన అధికారి ఉదయ్ కుమార్, వార్డ్ మెంబర్లు తలారి హేమంత్ గంభీరావుపేట అఖిల్, మాజీ సర్పంచ్ లింగంపల్లి పోచయ్య బిఎల్వోలు, అంగన్వాడి కార్యకర్తలు కారోబార్ గంగామణి ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు



## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయము అకస్మాత్తుగా తనిఖీ చేసిన బాల్కొండ ఎమ్మార్వో శ్రీనివాస్

**బాల్కొండ, (ప్రజా జ్యోతి) ఆగస్టు 27** బాల్కొండ మండల కేంద్రంలోని గల కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా బాల్కొండ తహసీల్దార్ ఆర్. శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్ పరిసరాలు,వంటగది, డైనింగ్ హాల్ ,స్టోర్ రూమ్లను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన మెమో ప్రకారం పౌష్టికాహారం, నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు.తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను మరియు విద్యాబోధనలపై ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మరియు వార్డెన్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగినది.





## నారాయణ మృతి పార్టీకి తీరని లోటు



**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డె భూమన్న**

దళిత మోర్చా అధ్యక్షుడు మేతరి నారాయణ హఠాత్మరణం పార్టీకి తీరని లోటు అని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డిచ్ పల్లి మాజీ ఎంపీపీ గడ్డె భూమన్న అన్నారు ధర్పల్లి మండల కేంద్రంలోని గురువారం సాయంత్రం నారాయణ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు పార్టీ పటిష్టత కోసం నారాయణ ఆహోర్నిషలు కృషి చేశారని ఆయన గుర్తు చేశారు ఆయనతో పాటు స్థానిక బిజెపి నాయకులు కూడా పెద్ద ఎత్తున రావడంతో కుటుంబ సభ్యులు బాబోద్వేగానికి లోనయ్యారు నారాయణను తలుచుకుంటు బోరున విలపించారు కొందరు వ్యక్తులు నారాయణ వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని మోసం చేశారని వారి నుండి డబ్బులు తిరిగి ఇప్పించవలసిందిగా పార్టీ శ్రేణుల ముందు మొరపెట్టుకున్నారు విషయాన్ని ఎంపీ అరవింద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరానికి కృషి చేస్తామని పార్టీ శ్రేణులు వారిని సముదాయించారు ఈ సందర్భంగా గడ్డె భూమన్న పది వేలు పార్టీ మాజీ మండల అధ్యక్షుడు లోలం గంగారెడ్డి ఐదు వేలు ఆర్థిక సహాయం అందజేశారు ఎల్లప్పుడు నారాయణ కుటుంబానికి పార్టీ అండగ ఉంటుందని భరోసా ఇచ్చారు పరామర్శించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు జిర్ర మహిపాల్ యాదవ్ కోమటి గంగాదాసు చెలిమెల నవీన్ తాళ్ల రామచందర్ కర్క బాల్రెడ్డి ఇంజపురం సుమన్ అమృ నాయక్ సరిచంద్ నాయక్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నియోజకవర్గ ప్రజలకు రక్షా బంధన్ శు భాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి

**ఆనందోత్సవాల నడుమ పండుగ జరుపుకోవాలని సూచన**

**ఈ పండుగ ప్రతి ఉంటా సంతోషాన్ని నింపాలని ఆకాంక్ష**

**నిజామాబాదు రురల్ ( ప్రజా జ్యోతి)** రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ప్రజలకు శాసనసభ్యులు డా. ఆర్. భూపతి రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత, పరస్పర నమ్మకానికి ప్రతీకగా రాఖీ పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు.రక్షా బంధన్ పండుగ సోదర భావాన్ని మరింత బలోపేతం చేస్తుందని, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను పెంపొందించడంతో పాటు ప్రేమ, ఆప్యాయతలను చాటుతుందని ఎమ్మెల్యే తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా సోదరభావంతో, ఐకమత్యంతో ఈ పర్వదినాన్ని ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాఖీ వేడుకలు ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవించాలని డా. భూపతి రెడ్డి ఆకాంక్షించారు. మహిళలకు భద్రత, గౌరవం కల్పిస్తూ వారి సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రక్షా బంధన్ పండుగ ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత, సౌభ్రాతృత్వాన్ని మరింత పెంపొందించాలని ఈ మేరకు పత్రికా ప్రకటనలో ఎమ్మెల్యే కోరుకున్నారు.



## తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని తహసీల్దార్ రవీందర్ రావు తనిఖీ చేశారు.

**సిరికొండ ప్రజా జ్యోతి 27** సిరికొండ మండలం కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన తహసిల్దార్ రవీంద్రరావు ఈ సందర్భంగా వసతి గృహంలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, భోజన నాణ్యత మరియు వసతి గృహంలో అందుతున్న సౌకర్యాల గురించి విద్యార్థినులతో స్వయంగా మాట్లాడి వివరాలు తెలుసుకు న్నారు.అనంతరం వసతి గృహ పరిసరాలను పరిశీలించిన ఆయన, విద్యార్థినుల భద్రత, పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ వసతి గృహం చుట్టూ పెరిగిన పొదలు, పిచ్చి మొక్కలను వెంటనే తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.విద్యార్థినులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆయన సూచించారు.





## కిడ్స్ పార్క్ పాఠశాలలో ముందస్తు రాఖీ సంబరాలు

**సిరికొండ ప్రజా జ్యోతి 27** సిరికొండ మండల కేంద్రంలో గల కిడ్స్ పార్క్ పాఠశాలలో ముందస్తుగా రాఖీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఇళ్లలో స్వయంగా తయారు చేసుకుని వచ్చిన రాఖీలను ఒకరికొకరు కట్టుకొని, పరస్పరం శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ ఫర్హీన్ ఉన్నిసా మాట్లాడుతూ రాఖీ పండుగ ప్రాధాన్యత, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలకు రాఖీ ప్రతీకగా నిలుస్తుందని విద్యార్థులకు వివరించారు. సోదర సోదరీమణుల మధ్య ఆత్మీయత, అనుబంధాన్ని పెంపొందించడమే ఈ పండుగ ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఆయేషా ఫాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## కిసాన్ నగర్ గ్రామంలో సర్ ప్రక్రియ ను పరిశీలించిన ఎమ్మార్వో

**బాల్కొండ,(ప్రజా జ్యోతి)ఆగస్టు 27** బాల్కొండ మండలంలోని కిసాన్ నగర్ గ్రామంలో గ్రామపంచాయతీ లో సర్ ప్రత్యేక గ్రామసభలో తహసీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ గ్రామ సభలో సర్పంచ్ రామ్ రాజ్ గౌడ్,ఉప సర్పంచ్ మరియు రెవేన్యూ అధికారులు,జి పి ఓ ప్రేమ్ కుమార్ వార్డ్ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## నల్లవెల్లి శివగంగా కేదార్నాథ్ ఆలయంలో ఘనంగా భక్తి కార్యక్రమాలు





**ఇందల్వాయి. ( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 27** ఇందల్వాయి మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామ శివారులో ఉన్న శివగంగా కేదార్నాథ్ ఆలయంలో 11వ భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నామజపాలు, శివయ్యకు వజ్రాభిషేకం, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు.భజన సంప్రదాయం అంతరించిపోకుండా కాపాడాలనే ఉద్దేశంతో భక్తి కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేకంగా భజన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నారు. మొదటి పౌర్ణమి రోజున నల్లవెల్లి గ్రామ కళాకారులు భజన కార్యక్రమాన్ని నిర్వహించనుండగా, రెండో రోజు గౌరవం కళాబృందం ఆధ్వర్యంలో భజనలు నిర్వహించనున్నారు.అదేవిధంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు, కళాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భజన కార్యక్రమాల్లో పాల్గొని ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత భక్తిమయంగా మార్చాలని నిర్వాహకులు కోరుతున్నారు. భజన కళను, సంప్రదాయాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమాలను శివసేవలో సంతోష్ మహారాజ్, శివగంగా కేదార్నాథ్ ఆలయ నిర్వాహకులు పర్యవేక్షిస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై శివయ్య సేవలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

## సత్యశోధక్ పాఠశాలలో వృక్ష రక్షాబంధన్ - చెట్లకు రాఖీలు కట్టిన చిన్నారులు

**మానవాళి మనుగడకు చెట్లు సంరక్షించాలి సత్యశోధకు పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ నర్సయ్య**

**సిరికొండ ( ప్రజా జ్యోతి )ఆగస్టు 27** సిరికొండ మండల కేంద్రంలోని పర్యావరణ పరిరక్షణలో భాగంగా సత్యశోధక్ పాఠశాల నేషనల్ గ్రీన్ కోర్ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం వృక్ష రక్షాబంధన్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ప్లాస్టిక్కు దూరంగా ఆకులు, పువ్వులు, జనపనార వంటి సహజ పదార్థాలతో స్వయంగా రాఖీలు తయారు చేసి పాఠశాల ఆవరణలోని చెట్లకు కట్టారు. చెట్లను నరికివేయకుండా కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య మాట్లాడుతూ.. కోట్లాది జీవరాశులకు ప్రాణవాయువును అందించే వృక్షాలను రక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మనిషి అభివృద్ధి పేరిట చెట్లను నరికివేసి ప్రకృతి ప్రకోపానికి గురవుతున్నాడని, మానవాళికి, ప్రకృతికి మధ్య అనుబంధాన్ని పెంపొందించే ఉద్దేశంతోనే ఈ వృక్ష రక్షాబంధన్ వేడుకలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ కోర్ ఉపాధ్యాయులు సతీష్, ప్రశాంత్, శ్రీధర్, అంకిత్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





## చదువుకున్న బడికి అక్షర కానుక.. రూ.3 లక్షల పుస్తకాల వితరణ



**ప్రజాజ్యోతి, ఏర్గట్ల:** తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి చేయూతనందిం చాలనే సంకల్పంతో ఎలిగేటి అశోక్ దంపతులు ఏర్గట్ల పి.ఎం.శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయానికి సుమారు రూ.3 లక్షల విలువైన పుస్తకాలను అందజేశారు. కీర్తిశేషులు ఎలిగేటి రాజారాం జ్ఞాపకార్థం ఈ పుస్తకాలను వితరణ చేశారు. ముంబైలో స్థిరపడిన అశోక్, తాను విద్యాభ్యాసం చేసిన పాఠశాలకు ఏదైనా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకుని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని కోరారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు మునిరుద్దీన్ మాట్లాడుతూ కన్న ఊరికి, తాను చదువుకున్న పాఠశాలకు సేవ చేయడం గొప్ప విషయమని అన్నారు. గ్రంథాలయానికి విలువైన పుస్తకాలను అందించిన అశోక్ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు. సెలవుపై ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు కొమరగిరి కృష్ణాచారి చరవాణి ద్వారా మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడం అభినందనీయమని, గ్రంథాలయానికి విలువైన పుస్తకాలు అందించడం విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశోక్, గీత దంపతులను పాఠశాల ఉపాధ్యాయ బృందం సన్మానించింది. కార్యక్రమంలో ప్రవీణ్ శర్మ, ప్రసాద్, రాజ, నరసయ్య, విజయ్, గంగా మోహన్, ట్వింకిల్, సమత, జ్యోతి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వెంకటేశ్వర,మదర్ థెరిసా పాఠశాలల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**అన్నదమ్ముల అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ**

**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 27** శ్రీ వెంకటేశ్వర పాఠశాల మరియు మదర్ థెరిసా హైస్కూల్ ప్రాంగణాల్లో రక్షాబంధన్ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ రామలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి గారు, నరసింహారెడ్డి గార్ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రామలక్ష్మి గారు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో రక్షాబంధన్ పండుగకు విశిష్ట స్థానం ఉందని పేర్కొన్నారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ప్రేమానురాగాలకు, రక్షణ భావనకు ఈ పండుగ నిదర్శనమని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుంచే తోటివారిని గౌరవించడం, సోదరభావాన్ని పెంపొందించుకోవడం అలవర్చుకోవాలని ఆమె సూచించారు. హెడ్ మాస్టర్లు సుబ్బారెడ్డి మరియు నరసింహారెడ్డి మాట్లాడుతూ,విద్యతో పాటు నైతిక విలువలు, సంప్రదాయాలను భావితరాలకు అందించడమే పాఠశాల





ముఖ్య ఉద్దేశమని అన్నారు.పండుగల విశిష్టతను అర్థం చేసుకుని, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు తోటి విద్యార్థులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కోటగిరి మండల కేంద్రంలోని రెచ్చగొల్లి పాఠశాలలో రక్షాబంధనం నిర్వహించారు.



**కోటగిరి, ఆగస్టు 27, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న ఎలక్ట్రీషన్ నేరేడు భూమయ్య ఆధ్వర్యంలో ఎంపీపీ ఎస్ పాఠశాలలో రచ్చ గల్లీలోని 70 మంది విద్యార్థిని విద్యార్థులకు రాఖీని కట్టే సీట్లను ఇచ్చి నేను నీకు రక్ష నువ్వు నాకు రక్ష మనమందరము దేశానికి రక్ష అని పిల్లలకు రాఖీ కట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బాన్స్వాడ నియోజకవర్గంలో పలు వివాహ మహోత్సవాలకు హాజరైన బాన్సువాడ శాసనసభ్యులు, పోచారం శ్రీనివాస్ రెడ్డి.







**కోటగిరి ,ఆగస్టు 27, ప్రజా జ్యోతి .** బాన్స్వాడ నియోజకవర్గ పరిధిలో పలు వివాహాది శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, శ్రీ పోచారం శంభు రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మన్ శ్రీ కాసుల బాలరాజు , మాజీ డీసీసీబీ చైర్మన్ శ్రీ పోచారం భాస్కర్ రెడ్డి , నాయకులు శ్రీ పోచారం సురేందర్ రెడ్డి , బాన్సువాడ పట్టణ కేంద్రంలోని జి ఆర్ ఆర్ గార్డెన్స్ లో పాత బాన్సువాడ వాస్తవ్యులు శ్రీమతి ప్రతిమ – శ్రీ నరేష్ రెడ్డి గార్ల కుమార్తె సోహణ రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులు సోహణ రెడ్డి – రుత్విక్ రెడ్డి లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. హనుమకొండ జిల్లా బీమదేవర పల్లి మండలం ముల్కనూర్ గ్రామం అంచురి కన్వెన్షన్ లో పోచారం గారి సమీప బంధువు శ్రీమతి నాయిని అనురాధ – నరసింహారెడ్డి గార్ల కుమారుడు భువన చంద్ర రెడ్డి వివాహానికి హాజరై నూతన వధూవరులు భువన చంద్ర రెడ్డి – శివాణి గార్లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

బాన్సువాడ పట్టణ కేంద్రంలోని భారత్ గార్డెన్స్ లో ఇబ్రాహీంపేట్ శ్రీ ఊరటి బాలమణి – సాయిలు గార్ల కుమారుడు సాయి కుమార్ వివాహానికి హాజరై నూతన వధూవరులు సాయి కుమార్ – శ్రీలేఖ గార్లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మీనా గార్డెన్స్ లో బాన్సువాడ ( మీర్జాపూర్ ) వాస్తవ్యులు శ్రీ సబ్బిడి మంజుల – హన్మండ్లు గార్ల కుమార్తె సౌమ్య వివాహానికి హాజరై నూతన వధూవరులు సౌమ్య – విష్ణు గార్లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు వర్ని మండల కేంద్రంలోని సి సి డి ఫంక్షన్ హాల్లో ఎస్ ఎన పురం వాస్తవ్యులు శ్రీ చోడే శ్రీదేవి – శ్రీనివాస్ రావు గార్ల కుమార్తె పవిత్ర వివాహానికి హాజరై నూతన వధూవరులు పవిత్ర – సామ్రాట్ గార్లను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు కార్యకర్తలను వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపిటిసిలు మాజీ జెడ్పిటిసిలు , ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ బాన్సువాడలో ముందస్తుగా రక్షాబంధన్ నిర్వహణ.



**కోటగిరి, ఆగస్టు 27 , ప్రజా జ్యోతి.** బాన్స్వాడ పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో విద్యార్థిని విద్యార్థులకు ముందస్తుగా రక్షాబంధన్ ఉత్సవాలను గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఆచార్యులు రక్షా మంత్రం మేన బుద్ధ బాతిరాజా దాన వనోర్ధ మహాబలం తేనె త్వ్యామ బి బంధనమే రక్ష మాచల మాచల చురుకంటి రాఖి కట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు, ఆచార్యులు, ప్రధానోపాధ్యా యులు పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను అకస్మాత్తుగా తనికి చేసిన ఎమ్మార్వో



**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 27** బాల్కొండ మండల కేంద్రంలోని కిసాన్ నగర్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా బాల్కొండ తహసీల్దార్ ఆర్. శ్రీనివాస్ తనిఖీ చేశారు. విద్యార్థులపై,విద్యా పై ప్రతేక శ్రద్ధ వహించాలని సూచించారు,మరియు విద్యార్థులకు ప్రభుత్వ మెమో ప్రకారం నాణ్యతమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం.రాజేష్ పాల్గొనడం జరిగినది.

# ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి




**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 27** బాల్కొండ మండల కేంద్రంలోని ఎస్ఐ శైలేందర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి రోడ్డు భద్రత నిబంధనలను పాటించాలని బాల్కొండ ఎస్సై శైలేందర్ సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై బయటకు వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి తమ ప్రాణాలను కాపాడుకోవాలని లేని పరిస్థితులలో తమ కుటుంబం చిన్న భిన్నం అయిపోయే పరిస్థితులు ఉన్నాయని ఎస్సై కే.శైలేందర్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనానికి ఇన్సూరెన్స్ తప్పనిసరిగా అవసరమని ఆయన తెలిపారు.ఇన్సూరెన్స్ వాహనదారుని కుటుంబానికి ఆరోగ్య రక్ష అని తెలిపారు. రోడ్డుపై ద్విచక్ర వాహనాలు హెల్మెట్ లేకుండా బయటకు వెళ్ళవద్దని సూచించారు. అనంతరం డ్రైవింగ్ లైసెన్స్ ను 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని ఎస్సై తెలిపారు.మైనర్లకు తమ తల్లిదండ్రులు ద్విచక్ర వాహనాలను ఇవ్వవద్దని తెలిపారు. మైనర్లకు ద్విచక్ర వాహనాలను ఇస్తే తల్లిదండ్రులని బాధ్యత వహించలని తెలిపారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రత్యేక గ్రామసభ



**రెంజల్, ఆగస్టు 27( ప్రజా జ్యోతి ):** రెంజల్ మండల కేంద్రంలోని సాటాపూర్ గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు గ్రామంలోని ఓటరు జాబితాలో ఉన్న ప్రతి ఓటరు పేర్లు చదివి వినిపించారు ఓటర్ జాబితాలలో ఓటర్ల పేర్లు లేకపోతే సంబంధిత పత్రాలు సమర్పించి తమ పేర్లు నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని అధికారులు సూచించారు ఓటర్ లిస్టులో పేరులు తప్పులు గా ఉంటే నోటీసులు ఇవ్వడం జరుగుతుందని ఆ నోటీసులను మళ్లీ గ్రామపంచాయతీలో సమర్పిస్తే ఓటర్ లిస్టులో పేరు సరైన పేరు వస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏకార్ పాషా ప్రత్యేక అధికారి ఈశ్వర్ వార్డు మెంబెర్స్ దెబ్బడ రాజు, గంగాధర్,సాయమ్మ,గ్రామస్తులు కుర్మా సాయిలు, పిట్ల మధు, అర్జున్, గౌస్,ఐకేపీ సిబ్బంది రాజు,లావణ్య, కవిత, అంగన్వాడి కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకురావడమే మా ధ్యేయం.

**మాసాయి పేట యాదగిరి మాదిగ.**



**నవీపేట్: (ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి మండల కార్యవర్గ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ మాట్లాడు తూ నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకు వచ్చి శక్తివంతమైన ఉద్యమ సైనికులుగా తీర్చిదిద్దడమే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్దేశం అని అలాగే ప్రతి కార్యకర్త మరియు మండల నాయకులు బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం అహర్నిశలు పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా బోధ నియోజకవర్గ ఇన్చార్జి అకారం రమేష్ జిల్లా ఇన్చార్జి అధ్యక్షులను శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నూతన కమిటీ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ మందిరంలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు



**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 27** బాల్కొండ మండల కేంద్రంలోని మార్కండేయ మందిరంలో పద్మశాలీల చేతుల మీదుగా ఘనంగా రాఖీ పండుగ ఉత్సవాలు జరుపుకుంటారు.ఈ కార్యక్రమంలో మార్కండేయ మందిరానికి నూతన జెండాను వీధుల వెంబటి ఊరేగించిన తరువాత మార్కండేయ మందిరం పైన స్థాపిస్తారు. అనంతరం పద్మశాలీల కుల బంధువులు మార్కండేయ మందిరంలో ఒకరినొకరు ప్రేమతో రాఖీలు కట్టుకుంటారు. అనంతరం జంజరాలను పంపిణీ చేసి పద్మశాలి కుల బాంధవులు దరిస్తారు. అనంతరం పూజా కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవుల అధ్యక్షుడు అందే వెంకటగిరి నిర్వహణలో ఈ కార్యక్రమం జరుగుతుంది దీనికి మేతరులు,సంఘ సభ్యులు సహకరించి ఒకరినొకరు ఆలింగానే చేసుకుని రాఖీ పండుగను మార్కండేయ మందిరంలో పద్మశాలి కుల బంధువులు ఘనంగా జరుపుకుంటారు.

# గద్దె భూమన్న (రియాలిజం)



**ధర్పల్లి (ప్రజా జ్యోతి) ఆగస్టు 27** చిత్రలేఖనం అంటే రకరకాల రంగులతో పటాలను గీయటమే కాదండోయ్ దృశ్యాలను ఊహలను భావాలను వ్యక్తపరచడం వంటి అద్భుతమైన దృశ్యకళ కూడా అందులో ఒకటి ప్రాచీన కాలం నుండి దృశ్యకళకు మంచి ఆదరణ కూడా ఉంది కంటికి కనిపించే వస్తువులైన మనుషులనైనా ఉన్నది ఉన్నట్లుగా చిత్రీకరించడం రీయాలిజం అంటారు ఇందులో మంచి నైపుణ్యం పొందిన కళాకారిణి ఓన్నజీపేట గ్రామానికి చెందిన చెలిమెల నవీన్ సోదరి శ్రీజ ఆమె తన సృజనాత్మక కళకు పదును పెట్టింది గద్దె భూమన్న పై ఉన్న అభిమానంతో ఆయన పుట్టినరోజు రియాలిజం ఫోటోను బహుమానంగా ఇవ్వాలని భావించారు కానీ అది వీలుపడలేదట తాజాగా రాఖీ పండుగను పురస్కరించుకొని సోదరి కానుకగా అందజేసినట్లు చెప్పారు ఈ సందర్భంగా గద్దె భూమన్న శ్రీజకు కృతజ్ఞతలు తెలిపారు

# తీజ్ పండుగ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి





**బాల్కొండ,(ప్రజా జ్యోతి) ఆగస్టు 27** కమ్మర్పల్లి మండలం కేసీ తండా గ్రామపంచాయతీ, వాసన్గట్టు తండాలో నిర్వహించిన తీజ్ వేడుకల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఆయా తండాలలో జగదాంబ మాయి, సేవాలాల్ మహారాజ్లను దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గిరిజన సోదర,సోదరీమణులతో కలిసి పండుగ వేడుకల్లో పాల్గొని వారిని ఆత్మీయంగా పలకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తీజ్ పండుగ గిరిజన బంజారా సమాజానికి ఎంతో ప్రత్యేకమైన పండుగ అని అన్నారు.గిరిజన సమాజం ఐక్యత, సంప్రదాయాలు, సంస్కృతికి తీజ్ పండుగ ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. గిరిజనుల సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను తరతరాలకు కొనసాగిస్తూ భావితరాలకు అందించడం అభినందనీయమన్నారు.బంజారా సంస్కృతిలో ప్రత్యేక స్థానం కలిగిన సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అకాక్షించారు.ఈ సందర్భంగా గిరిజన సోదర,సోదరీమణులందరికీ తీజ్ పండుగ శుభాకాంక్షలను ఈ కార్యక్రమంలో స్థానిక గిరిజన పెద్దలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత,మహిళలు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భీమ్‌గల్ అభివృద్ధిని తొక్కిపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

సీఎం విలాసాలకు వందల కోట్లు,భీంగల్ అభివృద్ధికి నిధులు లేవా

బీఆర్ఎస్ హయాంలో 75% పనులు పూర్తి.. బిల్లులు ఆపి మిగిలిన 25% పనులను పడకేయించిన రేవంత్ సర్కార్

రూ.35 కోట్ల 100 పడకల ఆసుపత్రి, రూ.3.50 కోట్ల మార్కెట్, 12 కోట్ల సిసి/ బిటి రోడ్లు బస్ డిపోను గాలికొదిలేసిన కాంగ్రెస్ పాలకులు

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ 3 నెలల ఎన్నికల హామీ ఏమైంది?.. 6 నెలలైనా ఒక్క రూపాయి రాలేదు

హెలికాప్టర్ల అద్దెకు రూ.111 కోట్లు, మనుమడి ఫుట్ బాల్ గ్రౌండ్ కీ 10 కోట్లు, కొడంగల్ రోడ్డుకు రూ.3,500 కోట్లు ఉంటాయి కానీ భీమ్‌గల్‌కు రూ.20 కోట్లు ఇవ్వడానికి చేతులు రావా

అసెంబ్లీలో నిలదీసినా, మంత్రులను కలిసినా, నీళ్లు ముట్టకుండా నిరాహార దీక్ష చేసినా పాలకుల్లో చలనం లేదు.

పెండింగ్ బకాయిలు తక్షణమే విడుదల చేసి అసంపూర్తి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

భీమ్‌గల్ అభివృద్ధి సాధించే వరకు పోరాటం ఆగదు.. భవిష్యత్ ఉద్యమ కార్యాచరణపై నాకు భీంగల్ ప్రజలే మార్గదర్శనం చేయాలి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి





**భీంగల్,(ప్రజా జ్యోతి) ఆగస్టు 27** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, మెజారిటీ పనులు పూర్తి చేసిన ప్రజా ప్రయోజనకర భీంగల్ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత కాంగ్రెస్ పాలనలో మూతపడ్డ వ్యవస్థలను తాము అధికారంలోకి వచ్చాక పునరుద్ధరిస్తే, నేటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేస్తూ, బిల్లులు నిలిపివేసి భీమ్‌గల్ అభివృద్ధిని తిరోగమనం వైపు నడిపిస్తోందని మండిపడ్డారు. భీమ్‌గల్ పట్టణ అభివృద్ధిపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ సందర్భంగా అయన మాట్లాడారు.

**భీంగల్ బస్ డిపో :**

గతంలో కాంగ్రెస్ పాలనలో మూతపడిన భీమ్‌గల్ ఆర్టీసీ బస్ డిపోను, బీఆర్ఎస్ హయాంలో అప్పటి ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ సహకారంతో రూ.2.25 కోట్లతో సమగ్ర మరమ్మతులు చేయించి పునరుద్ధరించామని తెలిపారు.

డిపో మేనేజర్‌ను నియమించి బస్సు సర్వీసులను విజయవంతంగా నడిపించామని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే డిపోను మళ్లీ నిరుపయోగంగా మార్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం అక్కడ కేవలం ఒక చౌకీదార్ మాత్రమే ఉన్నారని, ప్రాంగణమంతా పిచ్చిమొక్కలు మొలిచి, కూలిన ప్రహరీ గోడను కూడా బాగు చేయలేని దయనీయ స్థితిలో ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. ఈ సమస్యపై శాసనసభలో గళమెత్తినా, క్షేత్రస్థాయిలో పోరాడినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు.

**అంతర్గత సిసి రోడ్లు / బీటి రోడ్స్**

భీమ్‌గల్ పట్టణ పరిధిలో ఇప్పటికే రూ.25 కోట్లతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, డ్రైనేజీ పనులను విజయవంతంగా పూర్తి చేశామని గుర్తుచేశారు.మిగిలిన గల్లీల అభివృద్ధి కోసం ఎన్నికల ముందే అప్పటి మంత్రి కేటీఆర్ సహకారంతో మరో రూ.10 కోట్లు (ఫంక్షన్ హాల్ తదితర పనులతో కలిపి మొత్తం రూ.12 కోట్లు) బడ్జెట్ ద్వారా మంజూరు చేయించి, టెండర్ ప్రక్రియ పూర్తి చేశామని తెలిపారు.అయితే మున్సిపల్ ఎన్నికల వేళ హడావుడిగా కొబ్బరికాయలు కొట్టి కంకర పోసిన కాంగ్రెస్ పాలకులు, గత 7-8 నెలలుగా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో ఆ పనులన్నీ అర్ధాంతరంగా నిలిచిపోయాయని విమర్శించారు.

**సమీకృత (వెజ్ నాన్-వెజ్ )మార్కెట్**

పట్టణ ప్రజలు, చిరువ్యాపారుల సౌకర్యార్థం రూ.3.50 కోట్లతో ఆధునిక మార్కెట్ నిర్మాణాన్ని ప్రారంభించి 50 శాతానికి పైగా పనులు పూర్తి చేయించామని వివరించారు.బీఆర్ఎస్ హయాంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించామని, మిగిలిన సుమారు రూ.80 లక్షల నుంచి రూ.1 కోటి పెండింగ్ బిల్లులను ప్రస్తుత ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో పనులు ఆగిపోయి, నేడు ఆ ప్రాంగణం పందుల సంచారానికి, పిచ్చిచెట్లకు నిలయంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రూ.35 కోట్లతో 100 పడకల హాస్పిటల్ భీంగల్ లో నిబంధనల ప్రకారం 30 పడకలకే అవకాశం ఉన్నప్పటికీ, మారుమూల ప్రాంత పేద ప్రజల వైద్య అవసరాల కోసం నాటి సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్ రావులను ఒప్పించి రూ.35 కోట్లతో 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేయించామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఇందులో రూ.22 కోట్లు భవన నిర్మాణానికి, మిగతా నిధులు వైద్య పరికరాలకు కేటాయించామని తెలిపారు.ఎన్నికలకు ముందే కేవలం 15 నెలల్లోనే నెలకు రూ.1 కోటి చొప్పున సుమారు రూ.15 కోట్ల విలువైన పనులు పూర్తి చేయించి, కాంట్రాక్టర్‌కు రూ.13.50 కోట్ల మేర బిల్లులు ఇప్పించామని పేర్కొన్నారు.మొత్తం ప్రాజెక్టులో 70 నుండి 75 శాతం పనులు తామే పూర్తి చేయగా, మిగిలిన 25 శాతం పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం వద్దకు వెళ్తే.. అసెంబ్లీ వేదికగా వైద్యారోగ్య శాఖ మంత్రి రూ. 5 కోట్లు ఇస్తామని చెప్పి కేవలం రూ. 2.27 కోట్లు మాత్రమే విడుదల చేశారని అన్నారు. గత 6 నెలలుగా నేను ప్రభుత్వాన్ని వివిధ రూపాల్లో ప్రశ్నిస్తుంటే కేవలం రూ. 30 లక్షల విలువైన నామమాత్రపు పనులు (టైల్స్, ఫ్లోరింగ్) మినహా మిగతా నిర్మాణం నిలిచిపోయిందని తెలిపారు.

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికల హామీలు ఏమయ్యాయిమున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఫిబ్రవరి 9న భీమ్‌గల్ వచ్చిన పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పట్టణాన్ని దత్తత తీసుకుంటానని, మూడు నెలల్లో రూ. 5 కోట్లు విడుదల చేయించి 100 పడకల ఆసుపత్రితో పాటు అన్ని పనులు పూర్తి చేస్తానని బహిరంగ హామీ ఇచ్చారని గుర్తుచేశారు.ఆ హామీని నమ్మి ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని మున్సిపల్ చైర్మన్‌గా గెలిపించినా, మూడు నెలల గడువు ముగిసి ఆరు నెలలు కావస్తున్నా అదనంగా ఒక్క రూపాయి నిధులు తేలేకపోయారని విమర్శించారు.ప్రజారోగ్యం కోసం బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా అసెంబ్లీలో (డిసెంబర్ 29, 2024 సమావేశాల రికార్డులు సహా) ప్రభుత్వాన్ని నిలదీసినట్లు తెలిపారు.ఎన్నికల హామీ ప్రకారం మే 15 నాటికి పనులు కాకపోవడంతో జూన్ 14న క్షేత్రస్థాయి పరిశీలన జరిపి హెచ్చరించామని, స్పందన లేకపోవడంతో జూలై 14న ప్రభుత్వ కళ్లు తెరిపించేందుకు మంచి నీళ్లు కూడా ముట్టకుండా కఠోర నిరాహార దీక్ష చేపట్టానని వివరించారు. పోలీసులు నిర్బంధించినా ఇంట్లోనే దీక్ష కొనసాగించానని తెలిపారు.ఆగస్టు 3న సచివాలయంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను స్వయంగా కలిసి వినతిపత్రం అందజేయగా, 10 రోజుల్లో నిధులు ఇస్తామని హామీ ఇచ్చి 15 రోజులు గడిచినా ఒక్క రూపాయి విడుదల చేయలేదని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు.ఖజానాలో డబ్బులు లేవనే సాకు చెబుతున్న ప్రభుత్వం, బడ్జెట్‌లో అధికారికంగా మంజూరైన పనులను నిలిపివేయడం ముమ్మాటికీ ప్రజాద్రోహమని మండిపడ్డారు.

ఇప్పటికే ఒక హెలికాప్టర్ ఉండగా నెలకు రూ. 5 కోట్లకు పైగా అద్దెతో ఏకంగా రూ.111 కోట్లు వెచ్చించి అదనపు హెలికాప్టర్‌ను అద్దెకు తీసుకోవడం ఏ రకమైన పొదుపు అని ప్రశ్నించారు (కేసీఆర్ పదేళ్లు ఒకే హెలికాప్టర్‌తో పాలించారని గుర్తుచేశారు).మనుమడి కోసం రూ.10 కోట్లతో ఫుట్‌బాల్ కోర్టులు, మెస్సీ పర్యటనల పేరిట ప్రచార ఆర్భాటాలకు వందల కోట్లు, అందాల పోటీలకు 100 కోట్లు,శంషాబాద్ కనెక్టివిటీ ఉన్నప్పటికీ సొంత భూముల ధర పెరగడం కోసం కొడంగల్ నుండి శంషాబాద్ వరకు రూ.3,500 కోట్లతో 6 వరుసల రహదారిని చేపట్టడానికి వేల కోట్లు ఉంటాయి కానీ భీమ్‌గల్ 100 పడకల ఆసుపత్రి, మార్కెట్, రోడ్లు పూర్తి చేయడానికి అవసరమైన రూ.15 నుండి 20 కోట్ల నిధులు ఇవ్వడానికి చేతులు రావడం లేదా అని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని సూటిగా నిలదీశారు.కేసీఆర్ ప్రభుత్వంలో మంజూరైన 100 పడకల ఆసుపత్రి, సమీకృత మార్కెట్, ఆర్టీసీ బస్ డిపో, అంతర్గత సిసి /బిటి రోడ్డు పనులను పెండింగ్ బిల్లులు విడుదల చేసి తక్షణమే పూర్తి చేయాలి.కాంట్రాక్టర్లకు రావాల్సిన రూ. 10 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేసి అన్ని పనులను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా అసెంబ్లీలో ప్రశ్నించినా, దీక్షలు చేసినా, మంత్రులను స్వయంగా కలిసినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమని, భీమ్‌గల్ అభివృద్ధి సాధన కోసం తదుపరి ఏ రూపంలో పోరాటం చేయాలో భీమ్‌గల్ ప్రజలే నాకు మార్గదర్శనం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఎంతటి ఉద్యమానికైనా తాను సిద్ధమని ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నర్సయ్య, మాజీ జెడ్పిటిసి రవి, మాజీ ఎంపిపి మహేష్, జిల్లా కో అప్షన్ మొయిజ్, శర్మ నాయక్, తుకాజీ నాయక్, శివసారి నర్సయ్య,కౌన్సిలర్ నీలం రవి,స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రహదారి భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలి





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** అక్రమ ధాబాలు,ఆక్రమణలనుతొలగించాలి-రహదారి ప్రమాదాల నివారణకుసమన్వయంతో పనిచేయాలి.జిల్లాలో రహదారి ప్రమాదాల నివారణకు అవసరమైన చర్యలను పటిష్టంగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ విక్టర్ అధికారులను ఆదేశించారు.గురువారం ఐడీఓసీలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ విక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో జిల్లా అటవీ అధికారి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రధాన రహదారులపై ప్రమాదాలకు కారణమయ్యే ప్రాంతాలను గుర్తించి, అవసరమైన రహదారి భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.అటవీ ప్రాంతాల గుండా వాహనాలు ప్రయాణించే సమయంలో వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా అటవీ అధికారి సూచించారు. అటవీ ప్రాంతాల్లో వాహనదారులు వేగ నియంత్రణ పాటించాలని, వన్యప్రాణుల సంరక్షణకు సహకరించాలని కోరారు.జాతీయ రహదారుల వెంబడి అనధికారికంగా నిర్వహిస్తున్న అక్రమ ధాబాలు, రహదారి భద్రతకు అవరోధంగా ఉన్న అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. రహదారులపై వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లాలో రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు రహదారుల పరిస్థితి, ప్రమాదకర మలుపులు, అవసరమైన సూచిక బోర్డులు, వేగ నియంత్రణ చర్యలు తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు.రహదారి భద్రతతో పాటు పర్యావరణం, వన్యప్రాణుల సంరక్షణకు సమాన ప్రాధాన్యతనిస్తూ అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ విక్టర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, అటవీ శాఖ అధికారి నీరజ్, ఆర్అండ్‌బీ ఈఈ అజ్మీరా రామ, ఎక్సైజ్ శాఖ అధికారి ముకుంద రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి ప్రసన్న, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ రవితేజతో పాటు సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శిబిరం





**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలోని ఉప్పల్వాయి గ్రామంలో గల రెసిడెన్షియల్ పాఠశాలలో ఆరోగ్య శిబిరం నిర్వహణ రెసిడెన్షియల్ పాఠశాలలో గురువారం ప్రాథమిక ఆరోగ్య సెంటర్ ఆధ్వర్యంలో ఆరోగ్య శిబిరం నిర్వహించినట్లు డా. ఎం. సురేష్, మెడికల్ ఆఫీసర్ తెలిపారు.ఈ ఆరోగ్య శిబిరంలో పాఠశాలలోని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా పరిశీలించారు. అనారోగ్యంతో ఉన్న 34 మంది విద్యార్థులను గుర్తించి, వారికి వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స మరియు మందులు అందించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్య సిబ్బందికి సమాచారంఅందించాలని సూచించారు.అనంతరం పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు మరియు హాస్టల్ పరిసరాలను పరిశీలించి, విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణం, సురక్షితమైన తాగునీరు, వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పారిశుధ్యంపై సూచనలు చేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పాఠశాల మరియు హాస్టల్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలనిసూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శివరామ్, డా. రమ్యశ్రీ, ఆశా కార్యకర్త అరుణ, హాస్టల్ హెల్త్ సూపర్‌వైజర్ సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# తీజ్ పండుగలో మోహన్ నాయక్‌కు ఘన సన్మానం





**ఇందల్వాయి:( ప్రజా జ్యోతి) ఆగస్టు. 27** ఇందల్వాయి మండల కేంద్రంలోని జీకే తండాకు చెందిన బంజారా జిల్లా సేవా సమితి అధ్యక్షులు రామవత్ మోహన్ నాయక్‌ను ఆర్మూర్ మండల పరిధిలోని ఓ తండా వాసులు తీజ్ పండుగ సందర్భంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. తండా పెద్దలు, తండావాసులు కలిసి మోహన్ నాయక్‌ను శాలువాతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా మోహన్ నాయక్ మాట్లాడుతూ.. బంజారా సమాజానికి చెందిన మనమంతా ఒక్కటేనని, రామారావు మహారాజ్, జగదాంబ దేవి బిడ్డలమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. బంజారా సమాజ అభివృద్ధికి అందరూ పరస్పరం సహకరించుకోవాలని కోరారు.తీజ్ పండుగ సందర్భంగా తనను ఆహ్వానించి ఘనంగా సన్మానించిన తండా పెద్దలు, గ్రామస్తులకు మోహన్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తండావాసులు కూడా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# బోధన్ ఆర్డీఓ, శ్రీమతి యం. విజయ కుమారి ఖండ్గాంవ్ లో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు...





**ప్రజాశక్తి బోధన్ ఆగస్టు. 27..** బోధన్ మండలంలోని కండ్గావ్ ప్రాథమిక పాఠశాల నందు, మధ్యాన భోజన వసతులను, వంటశాల ను సందర్శించి, అక్కడ పిల్లలకు సమకూరుస్తున్న భోజనం నాణ్యత ను పరిశీలించారు. అధ్యాపకులతో సంభాషించి, ఎటువంటి విద్యావిధానాలను అవలంబిస్తున్నారో తెలుసుకొని, వాటిని రాష్ట్ర ప్రభుత్వ మార్గనిర్దేశాల మేరకు నివృత్తి చేసుకునే విధంగా, అవసరమైన సూచనలను అందించారుగణితం మరియు ఆంగ్ల భాషా మాధ్యమం ఇప్పటి నుండే నాణ్యమైన స్థాయి లో బోధించటం వల్ల, గ్రామ స్థాయి విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయి లో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని పేర్కొన్నారు విద్యార్థులతో కాసేపు ముచ్చటించి, వారిలో స్ఫూర్తిని నింపారు.

# మండల ప్రజలకు రక్షా బంధన్ శుభాకాంక్షలు.

మండల కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు.

దయాకర్ రెడ్డి.

ఆనందోత్సవాల నడుమ పండుగ జరుపుకోవాలని సూచన

ఈ పండుగ ప్రతి ఉంటా సంతోషాన్ని నింపాలని ఆకాంక్ష



**రెంజల్, ఆగష్టు 27( ప్రజా జ్యోతి):** రక్షా బంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రెంజల్ మండల ప్రజలకు కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు అనంత ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి ఏజాస్ హైమద్,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత, పరస్పర నమ్మకానికి ప్రతీకగా రాఖీ పండుగను దేశవ్యాప్తంగా ప్రజలు జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు.రక్షా బంధన్ పండుగ సోదర భావాన్ని మరింత బలోపేతం చేస్తుందని, కుటుంబ సభ్యుల మధ్య అనుబంధాలను పెంపొందించడంతో పాటు ప్రేమ, ఆప్యాయతలను చాటుతుందని వారు తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలంతా సోదరభావంతో, ఐకమత్యంతో ఈ పర్వదినాన్ని ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆకాంక్షించారు.రాఖీ వేడుకలు ప్రతి ఇంటా సంతోషాన్ని నింపాలని,మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ప్రశాంతంగా జీవించాలని వారు ఆకాంక్షించారు. మహిళలకు భద్రత, గౌరవం కల్పిస్తూ వారి సంక్షేమానికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. రక్షా బంధన్ పండుగ ప్రజల మధ్య ప్రేమానురాగాలు, ఆత్మీయత, సౌభ్రాతృత్వాన్ని మరింత పెంపొందించాలని ఈ మేరకు పత్రికా ప్రకటనలో కోరుకున్నారు.

# బోధన్, ఆర్డిఓ యం. విజయ కుమారి. బోధన్ ఎమ్మార్వో విట్ట ల్ హి యరింగ్ సర్ ప్రక్రియ పరిశీలన....





**. ప్రజా జ్యోతి బోధన్ ఆగస్టు 27...** బోధన్ మండలంలోని కండగావ్ గ్రామపంచాయతీ పరిధిలో సర్ ప్రక్రియలో భాగంగాలో భాగంగా, నోటీస్ లు వెలువడిన తరువత ఉండే "సర్ హియరింగ్" లో భాగంగా, పిఎస్ నంబర్ 61, గుంజ్ రోడ్, బోధన్ నందు, బోధన్ తహసీల్దార్ గారి సమక్షం లో హియరింగ్ ను నిర్వహించి, ఆన్లైన్ పద్ధతి లో సంబంధిత వ్యక్తి యొక్క వోట్ ను పరిశీలించి, తదుపరి ప్రక్రియ అమలుపరచటం జరిగింది.పిమ్మట, ఖండ్గాంవ్ లో ని నంబర్ 01 లో బోధన్ ఎంపీడీవోగారి సమక్షం లో, అదే ప్రక్రియ ను పూర్తి చేసి, సర్ 2026 లో కీలక భాగమైన ""హియరింగ్"" ప్రక్రియ ను కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆవిష్కరించటం జరిగింది ఈ సందర్భంగా, ఆర్డీవో0 గారు ప్రజలతో మాట్లాడుతూ, హియరింగ్ ప్రక్రియ లో సదరు ఓటరు, ముందుగా చెప్పబడిన డాక్యుమెంట్ ల ను జత చేస్తూ, హియరింగ్ కు హాజరు కానీ ఎడల, వోట్ ను కోల్పోయే ప్రమాదం ఉన్నట్టు వారించారు

# నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ







**పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్**

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** కామారెడ్డిని యోజకవర్గంలోని మాచారెడ్డి మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రభుత్వ అధికారులతో కలిసి అర్హులైన పేద కుటుంబాలకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా

**మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ...!**

పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని అన్నారు.గత ప్రభుత్వాల హయాంలో దాదాపు 15 సంవత్సరాలుగా అనేక అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు.రేషన్ కార్డు లేకపోవడంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నిత్యావసర సరుకుల సబ్సిడీతో పాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలను పొందడంలో పేద కుటుంబాలు ఇబ్బందులు పడ్డాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం నూతన స్మార్ట్ రేషన్ కార్డుల జారీ ప్రక్రియను చేపట్టిందని షబ్బీర్ అలీ తెలిపారు. అర్హత ఉన్న ఏ కుటుంబం కూడా ప్రభుత్వ సంక్షేమానికి దూరం కాకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.నూతన రేషన్ కార్డు ద్వారా కుటుంబాలకు ప్రభుత్వ ప్రజా పంపిణీ వ్యవస్థ కింద సబ్సిడీపై బియ్యం వంటి నిత్యావసర సరుకులు పొందే అవకాశం కలుగుతుందని, అంతే కాకుండా రేషన్ కార్డు అనేక సంక్షేమ పథకాలకు అర్హతను నిర్ధారించే ముఖ్యమైన పత్రంగాఉపయోగపడుతుందని తెలిపారు. పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలను అర్హులకు చేరవేయడంలో రేషన్ కార్డులు కీలకంగా ఉంటాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే, మరోవైపు రాష్ట్రంలో మౌలిక వసతులు, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. మహాలక్ష్మి, ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ, కళ్యాణమస్తు--షాదీ ముబారక్ వంటి సంక్షేమ కార్యక్రమాలతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు గృహ సదుపాయం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులు, కార్మికులు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.కామారెడ్డి నియోజకవర్గంలో కూడా రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం,గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని షబ్బీర్ అలీ తెలిపారు. ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా చివరి అర్హుడి వరకు చేరాలి.పేద కుటుంబం ముఖంలో చిరునవ్వు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళుతున్నాం అని షబ్బీర్ అలీ అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రభుత్వ అధికారులు,మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ నర్సింగరావు, కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాచారెడ్డి సర్పంచ్ సంతోష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తిప్పపూర్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మ రెడ్డి, చుక్కపూర్ లక్ష్మి నర్సింహా ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, కామారెడ్డి పట్టణ అధ్యక్షులు సందీప్, మాజీ సొసైటీ చైర్మన్లు పూల్ చంద్, స్వామి గౌడ్, రాజమౌళి, సత్యనారాయణ, బాలరాజు గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, నాయకులు కార్యకర్తలు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## చిన్న మల్లారెడ్డిలో సర్ గ్రామ సభ





**కామారెడ్డి టౌన్ ఆగస్టు 27 ప్రజా జ్యోతి** ఎస్ఐఆర్-2026 హియరింగ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలినోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు సమర్పించాలి కామారెడ్డి, మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలో గురువారం గ్రామ సభను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామ సభలో గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, ప్రభుత్వ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామ సభలో ప్రధానంగా ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్-2026 పై ప్రజలకు అవగాహన కల్పించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక హియరింగ్ ప్రక్రియను అర్హత కలిగిన ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో తమ పేరు, చిరునామా, వయస్సు, ఇతర వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని తెలిపారు. హియరింగ్‌కు సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలను సంబంధిత అధికారులకు సమర్పించాలని, తమకు కేటాయించిన తేదీన హియరింగ్ కేంద్రానికి తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. ఓటరు జాబితాలో కొత్తగా పేరు నమోదు చేసుకునేందుకు ఫారం-6, అభ్యంతరాలు లేదా పేరు తొలగింపునకు ఫారం-7, వివరాల సవరణకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బీమాయల లక్ష్మీ రాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలకమైనదని, ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఎస్ఐఆర్-2026లో భాగంగా అధికారులు జారీ చేసిన నోటీసులను నిర్లక్ష్యం చేయకుండా, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హియరింగ్‌కు హాజరై తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు. గ్రామ సభలో గ్రామ ప్రజల నుంచి వచ్చిన సమస్యలు, సూచనలు, అభ్యంతరాలను ప్రజాప్రతినిధులు పరిశీలించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలను సమన్వయంతో చేపట్టాలని నిర్ణయించారు. ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీ రాజా గౌడ్, మండల అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ రామా గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సిద్ధ రాములు, కమ్మరి పీఏసీఎస్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ ఆనందరావు, ఉప సర్పంచ్ కుమ్మరి స్వప్న లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు అనుమాల రాము, గోపాల్ కృష్ణ, గుండ్లపల్లి రజిత, భార్గవి, ప్రవీణ్, జీపీఓ చిరంజీవి, రవికుమార్తో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు అధికారులు, బీఎల్ఓలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శిశు మందిర్‌లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు





**దేశం, ధర్మం, సంస్కృతికి రక్షగా నిలవాలి**

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 27 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలోని స్థానిక శ్రీ సరస్వతీ విద్యా మందిర్ హైస్కూల్లో గురువారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు, ఆచార్య బృందం ఉత్సాహంగా పాల్గొని ఒకరికొకరు రాఖీలు కట్టుకొని రక్షాబంధన్ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ నల్ల నాగభూషణం రక్షాబంధన్ పండుగ యొక్క ప్రాముఖ్యత, విశిష్టతను విద్యార్థులకు వివరించారు. భారతీయ సంస్కృతిలో రక్షాబంధన్‌కు ఎంతో విశిష్టమైన స్థానం ఉందని తెలిపారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా రాఖీ పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు.

**శ్రావణ పౌర్ణమికి ప్రత్యేక విశిష్టత**

శ్రావణ మాసం శివునికి, విష్ణువుకు ఎంతో ఇష్టమైన మాసంగా భావిస్తారని ప్రధానాచార్యులు తెలిపారు. ఈ పవిత్ర శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజున రాఖీ పౌర్ణమి నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి, ధర్మంతో రక్షాబంధన్ పండుగకు విడదీయరాని సంబంధం ఉందని విద్యార్థులకు వివరించారు.సర్వవిద్యలకు అధిపతిగా భావించే హయగ్రీవుని జన్మదినంతో, అలాగే సంస్కృత భాషకు సంబంధించిన సాంస్కృతిక ప్రాధాన్యతతో శ్రావణ పౌర్ణమికి ఉన్న విశిష్టతను వివరించారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకొని వాటిని భవిష్యత్ తరాలకు అందించాలని సూచించారు.'రాఖీ అంటే రక్ష''రాఖీ' అంటే రక్ష అని ప్రధానాచార్యులు పేర్కొన్నారు. రాఖీ కట్టడం కేవలం ఒక సంప్రదాయం మాత్రమే కాదని, పరస్పరం రక్షించుకోవాలనే బాధ్యతకు ప్రతీక అని తెలిపారు. రాఖీ కట్టే ముందు పఠించాల్సిన శ్లోకాన్ని విద్యార్థులకు వివరించి, దాని భావాన్ని కూడా తెలియజేశారు."నీకు నేను రక్ష.. నాకు నువ్వు రక్ష.. ఇద్దరమూ దేశానికి, ధర్మానికి, సంస్కృతికి రక్ష" అనే సందేశంతో రక్షాబంధన్ పండుగ యొక్క అసలు స్ఫూర్తిని విద్యార్థులకు తెలియజేశారు. దేశం, ధర్మం, భారతీయ సంస్కృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు.

**ఉత్సాహంగా రాఖీలు కట్టుకున్న విద్యార్థులు**

కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా, సంతోషంగా పాల్గొన్నారు. పరస్పరం రాఖీలు కట్టుకొని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. రక్షాబంధన్ పండుగ ద్వారా విద్యార్థుల్లో ప్రేమ, సోదరభావం, ఐక్యత, పరస్పర గౌరవం వంటి విలువలు పెంపొందుతాయని ఆచార్య బృందం పేర్కొంది.భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టతను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశంతో పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం, సంప్రదాయాలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను అలవరచుకోవాలని సూచించారు. ఈ రక్షాబంధన్ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఆచార్య బృందం పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హాకీ క్రీడాకారులకు పిలుపు

**జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి హాకీ టోర్నమెంట్**

**కామారెడ్డి, టౌన్ ఆగస్టు 27 ప్రజా జ్యోతి** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా హాకీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్--17 బాల, బాలికల జిల్లా స్థాయి 7--ఏ--సైడ్ హాకీ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు హాకీ అసోసియేషన్ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు నీలం లింగం, జిల్లా కోశాధికారి నోముల మధుసూదన్ రెడ్డి తెలిపారు.

జిల్లాలోని యువ క్రీడాకారుల్లో హాకీపై ఆసక్తిని పెంపొందించడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించడం, క్రీడా రంగంలో యువతను మరింతగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ జిల్లా స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఈ పోటీలు జిల్లాలోని హాకీ క్రీడాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు మంచి వేదికగా నిలవనున్నాయని తెలిపారు.

**ఆగస్టు 29న పోటీలు**

జిల్లా స్థాయి అండర్--17 బాల, బాలికల 7ఏ--సైడ్ హాకీ టోర్నమెంట్ ఆగస్టు 29వ తేదీన నిర్వహించనున్నారు. కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని అండర్--17 విభాగానికి చెందిన బాల, బాలికల హాకీ క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొనవచ్చని పేర్కొన్నారు.పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు నిర్ణీత సమయానికి ముందుగానే స్టేడియానికి చేరుకొని అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. ఆగస్టు 29న ఉదయం 9 గంటలలోపు క్రీడాకారులందరూ ఇందిరాగాంధీ స్టేడియంలో హాజరు కావాలని హాకీ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు.

**నేటి యువత క్రీడల వైపు రావాలి**

విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రతిభావంతులైన క్రీడాకారులు కూడా ఇటువంటి పోటీల ద్వారా తమ ప్రతిభను చాటుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. జిల్లాలో హాకీ క్రీడను మరింత అభివృద్ధి చేసేందుకు భవిష్యత్తులో కూడా వివిధ స్థాయిల్లో పోటీలు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

**ఆగస్టు 28 సాయంత్రం 5 గంటలలోపు ఎంట్రీలు**

టోర్నమెంట్‌లో పాల్గొనదలచిన క్రీడాకారులు తమ ఎంట్రీలను ఆగస్టు 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు నమోదు చేసుకోవాలని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఎంట్రీల కోసం 9494259901 ఫోన్ నంబర్‌కు సమాచారం అందించాలని తెలిపారు. చివరి తేదీ అనంతరం ఎంట్రీలు స్వీకరించబడవని, ఆసక్తి ఉన్న క్రీడాకారులు ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న ఈ జిల్లా స్థాయి హాకీ టోర్నమెంట్‌ను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని ఉత్సాహంగా పాల్గొనాలని హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నీలం లింగం, జిల్లా కోశాధికారి నోముల మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని పోటీలను విజయవంతం చేయాలని కోరారు.

**నీలం లింగం జిల్లా అధ్యక్షులు**
**నోముల మధుసూదన్ రెడ్డి జిల్లా కోశాధికారి**
**హాకీ అసోసియేషన్, కామారెడ్డి**

## గర్గుల్ గ్రామంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు



**కామారెడ్డి టౌన్ ఆగస్టు 27 ప్రజా జ్యోతి** మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులుకామారెడ్డి మండలం, గర్గుల్: గర్గుల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామ ఉపసర్పంచ్ గుంటికాడి ప్రవీణ్ కుమార్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గంప గోవర్ధన్ వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉపసర్పంచ్ గుంటికాడి ప్రవీణ్ కుమార్‌తో పాటు మనోజ్ కుమార్, మల్లేష్ యాదవ్, దుమల రవి, రజనీకాంత్, యేసు స్వామి, మధుసూదన్, సంజీవచారి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కొత్తగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి తమవంతు కృషి చేస్తామని తెలిపారు. గ్రామంలో పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం కల్పిస్తామని, పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.గర్గుల్ గ్రామంలో చోటుచేసుకున్న ఈ చేరికలతో బీఆర్ఎస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది. రానున్న రోజుల్లో మరింత మంది నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కొట్టూరి జగదీశ్వర్, గడ్డం జీవన్ రెడ్డి, సాయికుమార్, నిమ్మ శంకర్ చందపాషా కాశీమ్ తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల ఫోరం ఇంచార్జిగా నితిన్ పాటిల్

**గాంధారి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల వార్డ్ మెంబర్స్ ఫోరం ఇన్‌చార్జిగా సిందే నితిన్ పాటిల్‌ను నియమించారు. ఈ మేరకు ఫోరం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షురాలు నాగబెల్లి జ్యోతి, జిల్లా అధ్యక్షులు బబ్లు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా నూతన మండల ఇన్‌చార్జి సిందే నితిన్ పాటిల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటీ నాయకులకు, సహకరించిన ఫోరం సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని వార్డ్ మెంబర్ల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు.గ్రామ పంచాయతీల్లో వార్డ్ మెంబర్ల హక్కుల పరిరక్షణతో పాటు వారికి రావాల్సిన గౌరవ వేతనం, నిధుల సాధనకు ఫోరం వేదికగా పోరాడుతానని తెలిపారు. మండలంలోని వార్డ్ మెంబర్లందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి ఫోరంను మరింత బలోపేతం చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫోరం నాయకులు, వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు, శ్రేయోభిలాషులు పాల్గొని సిందే నితిన్ పాటిల్‌కు అభినందనలు తెలిపారు.



# రాఘవాపూర్‌లో ఎస్ఐఆర్-2026 హియరింగ్ గ్రామ సభ

**హియరింగ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు సమర్పించాలి**



**కామారెడ్డి టౌన్, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)లో భాగంగా కామారెడ్డి మండలం రాఘవాపూర్ గ్రామంలో గురువారం ప్రత్యేక హియరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటర్ల విచారణ ప్రక్రియను నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ విచారణలో ఓటరు జాబితాకు సంబంధించిన అభ్యంతరాలు, సూచనలు, దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా హియరింగ్‌కు హాజరైన ఓటర్లకు ఎస్ఐఆర్-2026 కార్యక్రమం ఉద్దేశం, ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవాల్సిన ఆవశ్యకతపై అధికారులు, బీఎల్ఓలు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, పేరు తొలగింపు, వ్యక్తిగత వివరాల సవరణకు సంబంధించి ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు. ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, పేరు, చిరునామా తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి సకాలంలో సవరణలు చేయించుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం, అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను సరిచేయడం ఎస్ఐఆర్-2026లో ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల్ నరేష్, ఉప సర్పంచ్ నరేష్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు, వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్-2026లో భాగంగా హియరింగ్‌కు సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లు వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు.

తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత కేంద్రానికి హాజరై, అధికారులు కోరిన పత్రాలను అందజేసి విచారణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్ సూచించారు. ఓటరు జాబితా సక్రమంగా ఉండటం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి అర్హత కలిగిన వ్యక్తి తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. హియరింగ్ కేంద్రంలో ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలు, దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించారు. ఓటర్లకు అవసరమైన సందేహాలను నివృత్తి చేస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు కూడా హియరింగ్ కేంద్రానికి హాజరై తమ ఓటరు వివరాలను పరిశీలించుకున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల్ నరేష్, ఉప సర్పంచ్ నరేష్, అధికారులు, వార్డు అధికారులు, బీఎల్ఓ బలరాం, జీపీఓ రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

**మాచారెడ్డి పి ఏ సి ఎస్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం**

**కామారెడ్డి టౌన్ ఆగస్టు 27 ప్రజా జ్యోతి** రైతులకు సకాలంలో రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించడంలో పి ఏ సి ఎస్ లు కీలక పాత్ర పోషించాలి: ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాచారెడ్డి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఏ సి ఎస్) నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన పి ఏ సి ఎస్ చైర్మన్‌గా నౌసిలాల్ నాయక్ ప్రమాణ స్వీకారం చేయగా, నూతన పాలకవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని, రైతులకు అవసరమైన రుణాలు, విత్తనాలు, ఎరువులు, ఇతర వ్యవసాయ సేవలను సకాలంలో అందించడంలో పి ఏ సి ఎస్ లు కీలక పాత్ర పోషించాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ తెలిపారు. రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, సాగునీటి వనరుల అభివృద్ధి, రైతు బీమా వంటి కార్యక్రమాలతో వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధిని వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు."రైతు కుటుంబం ఆర్థికంగా బలపడితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత. పి ఏ సి ఎస్ లు కేవలం రుణాలు అందించే సంస్థలుగా కాకుండా రైతుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడే కేంద్రాలుగా పనిచేయాలి" అని షబ్బీర్ అలీ సూచించారు. నూతన పి ఏ సి ఎస్ చైర్మన్ నౌసిలాల్ నాయక్‌ను ప్రత్యేకంగా అభినందించిన ఆయన, రైతులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమానంగా సేవలు అందించాలని, పి ఏ సి ఎస్ ను ఆర్థికంగా బలోపేతం చేస్తూ రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. మాచారెడ్డి మండల రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు సహకారం అందిస్తానని షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు. కామారెడ్డి నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ప్రజా సంక్షేమంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి, గ్రామీణాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.



**పలువురు నాయకుల హాజరు**

ఈ కార్యక్రమంలో మాచారెడ్డి మాజీ ఎంపీపీ సురేష్ నర్సింగరావు, కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, మాచారెడ్డి సర్పంచ్ సంతోష్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బాలరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెడ్డి నాయక్, భిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మారెడ్డి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్, మాజీ సొసైటీ చైర్మన్లు పూల్ చంద్, స్వామిగౌడ్, రాజమౌళి, సత్యనారాయణ, బాలరాజుగౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మాతు సంగంలో ఘనంగా ఎస్ఐఆర్ గ్రామసభ, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





**గాంధారి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)**గాంధారి మండలంలోని మాతు సంగం గ్రామంలో గురువారం ఎస్ఐఆర్ గ్రామసభతో పాటు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ నంబర్లు 39, 40 పరిధిలోని ఓటర్ల వివరాలను పరిశీలించి, ఎస్ఐఆర్ ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలపై గ్రామసభలో చర్చించారు.గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వందన--బల్వంత్‌రావు తెలిపారు. అనంతరం అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బుచ్చి స్వామి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, బీఎల్ఓ, అన్ని పార్టీలకు చెందిన బీఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్‌రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయిలు, గ్రామస్థులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026 హియరింగ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు సమర్పించాలి అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి, కామారెడ్డి ఆగస్టు 27 ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (సర్-2026)లో భాగంగా కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని ప్రత్యేక హియరింగ్ కేంద్రంలో గురువారం ఓటర్ల విచారణ ప్రక్రియ నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం 1 గంట నుంచి 49 మంది ఓటర్లకు సంబంధించిన అంశాలపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి, ఓటర్ల వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు లేదా వివరాల సవరణకు సంబంధించి ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా దరఖాస్తులు చేసుకునే విధానంపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి మాట్లాడుతూ, ఎస్ఐఆర్-2026 కార్యక్రమం ప్రజాస్వామ్య ప్రక్రియలో అత్యంత కీలకమని అన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, ఓటరు జాబితాలోని వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు.హియరింగ్‌కు సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని, తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత కేంద్రానికి హాజరై విచారణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి ఇఫ్తిఖార్ షిరీన్, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, కౌన్సిలర్లు, సూపర్‌వైజర్ అధికారులు, వార్డు అధికారులు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.



# జువ్వడిలో సోలార్ ప్రాజెక్టుకు స్థల పరిశీలన



**గాంధారి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని జువ్వడి గ్రామంలో ప్రతిపాదిత సోలార్ ప్రాజెక్టు నిర్మాణానికి అనువైన స్థలాన్ని అధికారులు గురువారం పరిశీలించారు. ప్రాజెక్టు ఏర్పాటుకు అవసరమైన స్థల అనుకూలత, విద్యుత్ అవసరాలు, మౌలిక వసతులు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా డీఆర్‌డీఓ దామోదర్‌రెడ్డి, డీపీఎం సాయిలు, ఏపీఎం ప్రసన్నకుమార్, రెడ్కో సంస్థ ప్రతినిధులు, విద్యుత్ శాఖ ఈఈ, పంచాయతీరాజ్ శాఖ ఈఈ తదితర అధికారులు పాల్గొన్నారు. సోలార్ ప్రాజెక్టు ఏర్పాటుతో గ్రామీణ ప్రాంతాల్లో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని ప్రోత్సహించడంతో పాటు విద్యుత్ అవసరాలను తీర్చేందుకు అవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.ప్రాజెక్టు ఏర్పాటుకు సంబంధించిన సాంకేతిక, పరిపాలనా అంశాలను పరిశీలించిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జువ్వడిలో ప్రతిపాదిత సోలార్ ప్రాజెక్టు పచ్చదనం, స్వచ్ఛమైన ఇంధనం, స్థిరమైన అభివృద్ధికి దోహదపడేలా ఉంటుందని అధికారులు అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షురాలు బాలవ్వ, సీసీలు గౌర్రె రాములు, శేఖర్, రమేష్, గ్రామ సర్పంచ్ గొల్ల శాంతవ్వతో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చద్మల్‌తండాలో ప్రత్యేక గ్రామ సభ

**అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు నమోదు చేయాలి -కలెక్టర్ ప్రతిమా సింగ్**



**గాంధారి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని చద్మల్‌తండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక గ్రామ సభను గురువారం నిర్వహించారు. ఈ గ్రామ సభను జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ ప్రతిమా సింగ్ సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు.తండాలోని ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని, ఒక్క అర్హుడి ఓటు కూడా జాబితాలో మిస్ కాకుండా 100 శాతం ఓటర్ల నమోదు జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. ఓటర్ల జాబితాను పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరి వివరాలు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ప్రభాకర్, తహసీల్దార్ రేణుక చౌహాన్, ఎంపీడీఓ రాజేశ్వర్, సర్పంచ్ బస్సి దేవి నాయక్, ఉప సర్పంచ్ ప్రవీణ్ నాయక్, పంచాయతీ కార్యదర్శి ఓంకార్, పాలకవర్గ సభ్యులు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్-2026 హియరింగ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు సమర్పించాలి**



**కామారెడ్డి,టౌన్ ఆగస్టు 27 ప్రజా జ్యోతి** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ ఐ ఆర్-2026)లో భాగంగా కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ప్రత్యేక హియరింగ్ కేంద్రంలో గురువారం ఓటర్ల విచారణ ప్రక్రియ నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఉదయం గంట నుంచి మంది ఓటర్లకు సంబంధించిన అంశాలపై విచారణ చేపట్టారు.ఈ సందర్భంగా ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలను పరిశీలించి, ఓటర్ల వివరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు లేదా వివరాల సవరణకు సంబంధించి ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా దరఖాస్తులు చేసుకునే విధానంపై ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చింతల దివ్య రవితేజ గౌడ్ మాట్లాడుతూ, ఎస్ఐఆర్-2026 కార్యక్రమం ప్రజాస్వామ్య ప్రక్రియలో అత్యంత కీలకమని అన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడడంతో పాటు, ఓటరు జాబితాలోని వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు.హియరింగ్‌కు సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని, తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత కేంద్రానికి హాజరై విచారణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతల దివ్య రవితేజ అధికారులు, జి పి ఓ రవి కుమార్ వార్డు సభ్యులు అధికారులు, బీఎల్ఓలు రూప తదితరులు పాల్గొన్నారు.

# నేరల్‌తండాలో ప్రత్యేక గ్రామ సభ



**గాంధారి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** గాంధారి మండలంలోని నేరల్‌తండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ--2025లో భాగంగా ప్రత్యేక గ్రామ సభను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా 18 ఏళ్లు నిండిన ప్రతి యువతి, యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బస్సీ రవీందర్, ఉపసర్పంచ్ రాథోడ్ నెహ్రూ, పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్వేత, మాజీ వైస్ ఎంపీపీ భజనలాల్, జీపీఓ సిద్దయ్య, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బస్సీ బంతియా, బిచ్చం కాంట్రాక్టర్, రాథోడ్ సుభాష్, ప్రకాష్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం









అంతంపల్లి పిఏసిఎస్ ఘనంగా నిర్వహణ

**కామారెడ్డి ప్రతినిధి ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డిని యోజకవర్గం లోని అంతంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా చిట్టెడి సుధాకర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగా, నూతన పాలకవర్గ సభ్యులు కూడా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.

**షబ్బీర్ అలీ మాట్లాడుతూ..!**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రైతు ఆర్థికంగా బలపడితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.రైతులకు అవసరమైన పంట రుణాలు, విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సేవలు సకాలంలో అందించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. కేవలం రుణాలు అందించే సంస్థలుగా కాకుండా రైతుల సమగ్ర అభివృద్ధికి తోడ్పడే కేంద్రాలుగా పనిచేయాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రైతు భరోసా, పంట రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు బీమా, సాగునీటి వనరుల అభివృద్ధి వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని షబ్బీర్ అలీ తెలిపారు.రైతులకు మెరుగైన మార్కెట్ సదుపాయాలు,మౌలిక వసతులు కల్పించడంతో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిని వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.అంతంపల్లి నూతన చైర్మన్ చిట్టెడి సుధాకర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించిన షబ్బీర్ అలీ,రైతులు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. రాజకీయాలకు అతీతంగా ప్రతి రైతుకు సమానంగా సేవలందిస్తూ పిఏసిఎస్ సొసైటీని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నూతన పాలకవర్గం సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. అంతంపల్లి, లక్ష్మీదేవునిపల్లి తదితర గ్రామాల రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు సహకారం అందిస్తానని షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు.కామారెడ్డి నియోజకవర్గంలో గ్రామీణ మౌలిక వసతులు, రహదారులు, తాగునీరు, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.ప్రజా సంక్షేమంతో పాటు గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేస్తూ అభివృద్ధి ఫలాలు ప్రతి గ్రామానికి చేరేలా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, అంతంపల్లి సర్పంచ్ మంజుల సంజీవరెడ్డి, లింగారెడ్డి, బిక్కనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, తిప్పాపూర్ సొసైటీ చైర్మన్ భీంరెడ్డి, కామారెడ్డి సొసైటీ చైర్మన్ గూడెం శ్రీనివాస్ రెడ్డి, చుక్కాపూర్ లక్ష్మీనర్సింహ ఆలయ చైర్మన్ కమలాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్, సుదర్శన్, కౌన్సిలర్ మోతిలాల్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు భూమని బాలరాజ్, తాటిపాముల లింబాద్రి, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్, యాదవ రెడ్డి, కామారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సందీప్ తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.అనంతరం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం కూడా నిర్వహించి, అర్హులైన లబ్ధిదారులకు కార్డులను అందజేశారు.

## లక్ష్మాపూర్ పాఠశాలలో ఏకరూప దుస్తుల పంపిణీ



**ఎల్లారెడ్డి, ఆగస్టు -27(ప్రజా జ్యోతి )**లక్ష్మాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ నాయిక మంజుల సాయిలు ఏకరూప దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మంజుల సాయిలు మాట్లాడుతూ... ప్రభుత్వం పేద విద్యార్థులకు పెద్ద పీఠ వేస్తుందని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఏకరూప దుస్తులు ధరించడం వల్ల వారి మధ్య సమానత్వం, ఐక్యత ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయిక మంజుల సాయిలు, ఉప సర్పంచ్ బోదాస్ సాయిరాం, వార్డు మెంబర్లు, మహిళా సంఘం అధ్యక్షురాలు మైసని గంగామణి, ఉపాధ్యాయులు జి. శివరాములు, హెచ్. సంతోషి తదితరులు పాల్గొన్నారు.

## బీసీ మహిళలకు ఉచిత ఆటోమేటిక్ కుట్టు మిషన్లు - దరఖాస్తు చేసుకోవాలని



**ఎల్లారెడ్డి, ఆగస్టు 27(ప్రజా జ్యోతి )**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకం కింద అర్హులైన బీసీ మహిళలకు ఉచితంగా ఆటోమేటిక్ కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీఓ తాహెరా బేగం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.వెనుకబడిన తరగతుల సంక్షేమ (డి) శాఖ ఉత్తర్వులు నెం.2, తేది 06.05.2026 ప్రకారం ఈ పథకాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. బీసీ మహిళలకు కుట్టు వృత్తి ఆధారిత స్వయం ఉపాధిని ప్రోత్సహించడం, వారి ఉత్పాదకతను పెంపొందించడంతో పాటు కుట్టు వ్యాపారాన్ని విస్తరించడం, ఆర్థిక స్వావలంబన కలిగిన మహిళా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు.కావున ఎల్లారెడ్డి మండలంలోని గ్రామాల్లో అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, నాయకులు వివిధ శాఖల అధికారులు ఈ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హత కలిగిన మహిళలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్-2026 హియరింగ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా

ధ్రువపత్రాలు సమర్పించాలి: జి.పి.ఓ. రవి



**కామారెడ్డి, టౌన్, ఆగస్టు 27, ప్రజా జ్యోతి** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)లో భాగంగా కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక హియరింగ్ కేంద్రంలో గురువారం ఓటర్ల విచారణ ప్రక్రియ నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు హియరింగ్ కేంద్రంలో ఓటర్లకు సంబంధించిన అభ్యంతరాలు, అభ్యర్థనలు, సూచనలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, వివరాల సవరణ తదితర అంశాలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకునేందుకు ఫారం-6, అనర్హులైన లేదా మృతిచెందిన వారి పేర్ల తొలగింపునకు ఫారం-7, ఓటరు వివరాల్లో మార్పులు, సవరణలకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ ఎస్ఐఆర్-2026 కార్యక్రమం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతో కీలకమైనదని అన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటంతో పాటు, ఇప్పటికే జాబితాలో ఉన్న తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని సూచించారు.హియరింగ్‌కు సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని ఆయన కోరారు. తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత కేంద్రానికి హాజరై విచారణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో తప్పులు, అభ్యంతరాలు ఉన్నట్లయితే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి వాటిని సరిచేసుకోవాలని తెలిపారు. ఓటు హక్కు ప్రతి అర్హత కలిగిన పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అందువల్ల ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. హియరింగ్ కేంద్రాల్లో అందుతున్న అవకాశాలను వినియోగించుకుని తమ ఓటు హక్కుకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, అధికారులు, వార్డు సభ్యులు, బీఎల్‌ఓలు శివకుమార్, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:** బీర్కూర్ మండల కేంద్రంలోని సన్ రైస్ పాఠశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు, విద్యార్థుల చేతులకు రాఖీలు కట్టి పరస్పరం రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా సంఘ భవన నిర్మాణానికి భూమిపూజ





మహిళా సంఘాల బలోపేతానికి రూ.10 లక్షల నిధులు

సర్పంచ్ దూకి లచ్చయ్య

**కామారెడ్డి ప్రతినిధి, ఆగస్టు 27 (ప్రజాజ్యోతి)** రామారెడ్డి మండలం ఈసన్నపల్లి గ్రామంలో మహిళా సంఘాల బలోపేతానికి మరో ముందడుగు పడింది. మహిళా సంఘ సభ్యులకు సమావేశాలు, శిక్షణా కార్యక్రమాలు, గ్రామ సంఘ కార్యకలాపాలు, వివిధ సామాజిక కార్యక్రమాలను నిర్వహించుకునేందుకు ప్రత్యేక భవనం నిర్మించేందుకు భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు అన్ని విధాలుగా ఉపయోగపడేలా భవనాన్ని నిర్మించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు.మహిళా సంఘ భవన నిర్మాణానికి పథకం కింద రూ.10 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. నిధులు అందుబాటులోకి రావడంతో భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మహిళా సంఘాల సభ్యులు ఒకే వేదికపై సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు శిక్షణా కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, గ్రామ సంఘానికి సంబంధించిన కార్యకలాపాలను నిర్వహించుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్థులు పేర్కొన్నారు.భవనం నిర్మాణం పూర్తయిన అనంతరం మహిళా సంఘాల సమావేశాలకు ప్రత్యేక వేదిక అందుబాటులోకి రానుంది. మహిళలు తమ సమస్యలను చర్చించుకోవడంతో పాటు సంఘాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధికి సంఘాలు కీలకంగా పనిచేస్తున్న నేపథ్యంలో ప్రత్యేక భవనం ఏర్పాటు కావడం గ్రామ మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని గ్రామస్థులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ లచ్చయ్య మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక భవనం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులతో భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో చేపట్టి త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు, సామాజికంగా మరింత చైతన్యవంతులయ్యేందుకు మహిళా సంఘాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాలకు మరింత ప్రోత్సాహం అందేలా గ్రామపంచాయతీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని సర్పంచ్ తెలిపారు. భవన నిర్మాణం పూర్తయిన తర్వాత మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణా తరగతులు, గ్రామ సంఘ కార్యక్రమాలు, మహిళల అవగాహన కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లచ్చయ్య, ఉప సర్పంచ్ రమేష్, గ్రామ పాలకవర్గం, సెక్రటరీ సత్యవతి, గ్రామ మహిళా సమైక్య సభ్యులు, సిఏ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ హియరింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రతిమా సింగ్





**ఎల్లారెడ్డి, ఆగస్టు 27:**జిల్లాలో ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా ఏర్పాటు చేసిన హియరింగ్ కేంద్రాలను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ప్రతిమా సింగ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎల్లారెడ్డి మున్సిపాలిటీ 10వ వార్డు, గాంధారి మండలం చద్మాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన హియరింగ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా హియరింగ్ కేంద్రాల్లో ఓటర్లకు అందుతున్న సేవలు, నోటీసులు జారీ చేసిన ఓటర్ల వివరాలు, ధృవపత్రాల సమర్పణ ప్రక్రియ, హియరింగ్ నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ ప్రక్రియలో నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా తమ ధృవపత్రాలను తప్పనిసరిగా హియరింగ్ కేంద్రంలో సమర్పించాలని సూచించారు. ఓటర్లు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమ అభ్యంతరాలు, ఆధారాలను సమర్పించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.హియరింగ్ తేదీలపై ఓటర్లకు ముందస్తు సమాచారం అందేలా అన్ని మండలాల తహసీల్దార్లు గ్రామాల్లో దండోరా వేయించి విస్తృత ప్రచారం చేయాలన్నారు. హియరింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో రొడ్డ ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ జాగ్జీవన్, గాంధారి తహసీల్దార్, సూపర్‌వైజర్లు, బూత్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం





**ఎల్లారెడ్డి, ఆగస్టు -27(ప్రజా జ్యోతి ),** ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం ఎల్లారెడ్డిలోని స్నేహ బాంక్వెట్ హాల్ లో నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గ సభ్యులు అధ్యక్షుడు పిన్నూరి రమేష్, ఉపాధ్యక్షుడు కుశల్కంటి మహేష్, జనరల్ సెక్రటరీ యశ్వంత్ పవార్, కోశాధికారిగా రాచర్ల సంతోష్,అధికార ప్రతినిధిగా ముస్త్యాల శ్రీధర్, కార్యవర్గ సభ్యులుగా శంభులింగం, సాయిరాం గౌడ్, పోచయ్య, గౌస్, అనిల్ నాయక్, బొల్లారం శ్రీనివాస్, బన్సీలాల్, మంగలి రాజు, ముఖ్రం, సాయికుమార్, సోమయాజులు తదితరులు ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్లారెడ్డి సీఐ రాజారెడ్డి హాజరయ్యారు. అతిథులుగా అడ్వకేట్ పండరి, లీగల్ అడ్వైజర్ గోపాల్ రావు అడ్వకేట్, కామారెడ్డి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు రజనీకాంత్, కామారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీనివాస్, సెక్రటరీ సుధాకర్ గౌడ్, చందు, మోయిన్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ మీడియా ఐక్యంగా ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

# తడి హిప్పర్గ ఎస్ఐఆర్- 2026 హియరింగ్ గ్రామ సభ

**హియరింగ్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత గడువులోగా ధ్రువపత్రాలు సమర్పించాలి**

**బిచ్కుంద , ఆగస్టు 27 (ప్రజా జ్యోతి)** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్-2026)లో భాగంగా కామారెడ్డి మండలం రాఘవాపూర్ గ్రామంలో గురువారం ప్రత్యేక హియరింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఓటర్ల విచారణ ప్రక్రియను నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ విచారణలో ఓటరు జాబితాకు సంబంధించిన అభ్యంతరాలు, సూచనలు, దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా హియరింగ్ కు హాజరైన ఓటర్లకు ఎస్ఐఆర్-2026 కార్యక్రమం ఉద్దేశం, ఓటరు జాబితాలో తమవివరాలను పరిశీలించుకోవాల్సిన ఆవశ్యకతపై అధికారులు, బీఎల్ఎలు అవగాహన కల్పించారు. ఓటరు జాబితాలో పేరు నమోదు, పేరు తొలగింపు, వ్యక్తిగత వివరాల సవరణకు సంబంధించి ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించారు.

ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి ఒక్కరూ పరిశీలించుకోవాలని, పేరు, చిరునామా తదితర వివరాల్లో ఏవైనా తప్పులు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి సకాలంలో సవరణలు చేయించుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి పౌరుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం, అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను సరిచేయడం ఎస్ఐఆర్-2026లో ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్న్ , ఉప సర్పంచ్ అంజలి ప్రలాద్ మాట్లాడుతూ.. ఓటు హక్కు ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైనదని అన్నారు. ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు, వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఎస్ఐఆర్-2026లో భాగంగా హియరింగ్కు సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లు వాటిని నిర్లక్ష్యం చేయకుండా నిర్ణీత గడువులోగా అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని కోరారు.

తమకు కేటాయించిన హియరింగ్ తేదీన సంబంధిత కేంద్రానికి హాజరై, అధికారులు కోరిన పత్రాలను అందజేసి విచారణ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్, ఉప సర్పంచ్ సూచించారు. ఓటరు జాబితా సక్రమంగా ఉండటం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి అర్హత కలిగిన వ్యక్తి తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. హియరింగ్ కేంద్రంలో ఓటర్ల నుంచి వచ్చిన అభ్యంతరాలు, సూచనలు, దరఖాస్తులను సంబంధిత అధికారులు పరిశీలించారు. ఓటర్లకు అవసరమైన




సందేహాలను నివృత్తి చేస్తూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పించారు. గ్రామ ప్రజలు కూడా హియరింగ్ కేంద్రానికి హాజరై తమ ఓటరు వివరాలను పరిశీలించుకున్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్విని సుదర్శన్ కంకర్నె , ఉప సర్పంచ్ అంజలి ప్రలాద్ సూర్యవంశీ ,గ్రామ పంచాయతీ కార్యదర్శి. జ్యోతి జాదవ్.అధికారులు, వార్డు అధికారులు, బీఎల్ భీంరావు , జీపీఓ సాయిలు.తదితరులు పాల్గొన్నారు.

# నల్లవాగు మత్తడిపై జిల్లా యంత్రాంగం

## ప్రజా జ్యోతి వార్తకు స్పందన..







**నిజాంసాగర్, ఆగస్టు 27 (ప్రజా జ్యోతి):** నిజాంసాగర్ మండలంలోని నర్సింగ్‌రావుపల్లి శివారులోని నల్లవాగు మత్తడి శిథిలావస్థకు చేరుకుని భారీ వరద ప్రవాహానికి గండ్లు ఏర్పడుతున్న విషయంపై నల్లవాగు మత్తడికి ముప్పు.. పట్టించుకోకపోతే భారీ నష్టం! అనే శీర్షిక ప్రజా జ్యోతిలో ప్రచురితమైన వార్తకు జిల్లా యంత్రాంగం స్పందించింది.మత్తడి పరిస్థితిపై అధికారులు దృష్టి సారించారు.నల్లవాగు మత్తడి ప్రమాదకరంగా మారుతున్న తీరుపై వచ్చిన కథనాన్ని పరిశీలించిన జిల్లా యంత్రాంగం, సంబంధిత ఇరిగేషన్ అధికారులకు వెంటనే మత్తడి వద్దకు వెళ్లి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించాలని ఆదేశాలు జారీ చేసింది.మత్తడికి ఏర్పడిన గండ్లు, వరద ప్రవాహం, మత్తడి ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి సమగ్ర నివేదిక అందించాలని అధికారులను ఆదేశించింది.జిల్లా యంత్రాంగం స్పందించడంపై మత్తడి పై ఆధారపడిన పరిసర ప్రాంతాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మత్తడికి మరింత నష్టం జరగకుండా అధికారులు తక్షణ రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు అవసరమైన శాశ్వత మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

# మీనాక్షి నటరాజన్ చేతులెత్తేసేరా

**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్‌గా మాజీ ఎంపీ మీనాక్షి నటరాజన్‌ను ఏఐసీసీ నియమించినప్పుడు.. అధికారంలో ఉన్న పార్టీలో చెలరేగుతున్న ఆధిపత్య పోరును, అసమ్మతులను ఆమె అరికడతారని అధిష్టానం, పార్టీ కేడర్ భావించాయి. రాహుల్ గాంధీ బృందంలో అత్యంత కీలక సభ్యురాలిగా, సాదాసీదా జీవితం గడిపే అవినీతి రహిత నాయకురాలిగా ఆమెకున్న గుర్తింపు తెలంగాణలోని ముఠా రాజకీయాలను గాడిలో పెడుతుందని భావించారు. అయితే, ఆచరణలో తెలంగాణ కాంగ్రెస్ నేతల స్వయంప్రతిపత్తి, వర్గ రాజకీయాల ముందు ఏఐసీసీ ప్లానింగ్ పూర్తిగా తేలిపోయిందనే పరిస్థితులు కనిపిస్తున్నాయి. గాంధీ భవన్ వేదికగా జరుగుతున్న ఆధిపత్య పోరును, ముఖ్యమంత్రి వర్గానికి, మిగిలిన సీనియర్ నేతలకు మధ్య ఉన్న వ్యత్యాసాలను ప్రాథమిక దశలోనే పరిష్కరించడంలో మీనాక్షి నటరాజన్ వైఖరి అత్యంత మెతకగా ఉందనే అభిప్రాయం బలపడింది. విమర్శలు, వివాదాలు రచ్చకెక్కిన ప్రతిసారీ సమీక్షలు , అంతర్గత చర్చలు లేదా కమిటీల పేరుతో సమయాన్ని గడపడమే తప్ప .. పార్టీ క్రమశిక్షణను దాటిన బడా నేతలపై కఠిన చర్యలు తీసుకునే సాహసం ఆమె చేయలేకపోయారు. దీనివల్ల అసమ్మతి నేతలకు ఏఐసీసీ పట్ల భయం లేకుండా పోయిందనే టాక్ వినిపిస్తోంది. అసమ్మతి స్వరాలు పెరిగినప్పుడు రాజీ మార్గాలు వెతకడం వేరు, కఠిన నిర్ణయాలతో పార్టీ లైన్ దాటకుండా చేయడం వేరు. తెలంగాణ కాంగ్రెస్ సంస్కృతికి తగ్గట్లుగా కఠిన నిర్ణయాలు తీసుకోకపోవడమే ఆమె వైఫల్యంగా కనిపిస్తోంది.తెలంగాణ కాంగ్రెస్‌లో సీఎం రేవంత్ రెడ్డికి ఉన్న పట్టు, అదే సమయంలో కేబినెట్ మంత్రులు , పాత తరం కాంగ్రెస్ నేతల నుంచి ఎదురవుతున్న తీవ్ర వ్యతిరేకతను సమన్వయం చేయడంలో ఇన్‌ఛార్జ్ వ్యవస్థ విఫలమైంది.




ఒకవైపు మంత్రుల మధ్య అంతర్గత పోరు, కొండా సురేఖ ఎపిసోడ్ వంటి ఘటనలు మీడియా ముందుకు వచ్చి పార్టీ ప్రతిష్టను దిగజార్చుతున్నా.. కేవలం అధిష్టానానికి నివేదికలు పంపడానికే ఇన్‌ఛార్జ్ పరిమితమయ్యారనే కామెంట్లు వస్తున్నాయి. ఈ అంతర్గత బలహీనతల నడుమ, మధ్యప్రదేశ్‌లో ఖాళీ అయిన రాజ్యసభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా మీనాక్షి నటరాజన్ నామినేషన్ దాఖలు చేయగా తెలంగాణలోని ఓ ప్రైవేట్ కేసు వివరాల వల్ల రిటర్నింగ్ ఆఫీసర్ నామినేషన్‌ను తిరస్కరించింది. ఆమె రాజకీయ జీవితంలో అతిపెద్ద ఎదురు దెబ్బగా మారింది. తెలంగాణ వంటి సంక్లిష్టమైన రాష్ట్రంలో గ్రూపు రాజకీయా లను నడిపించడంలో ఆమె అనుభవం సరిపోలేదనే సంకేతాలు పంపాయి. రాజ్యసభ అవకాశాన్ని కోల్పోవడం వల్ల ఢిల్లీ స్థాయిలోనూ, తెలంగాణ నేతల వద్ద కూడా ఆమె రాజకీయ పరపతి మరింత తగ్గిపోయిందనే విశ్లేషణలు సాగుతున్నాయి. కేవలం మంచి ఇమేజ్ , రాహుల్ గాంధీ ఆశీస్సులు మాత్రమే ప్రాంతీయంగా బలంగా ఉన్న వర్గ రాజకీయాలను నియంత్రించలేవు. తెలంగాణ కాంగ్రెస్ మరింత వివాదాల్లోకి వెళ్లకుండా ఉండాలంటే.. మీనాక్షి నటరాజన్ తన మెతక వైఖరి ని వీడి, శస్త్రచికిత్స తరహా కఠిన నిర్ణయాలు తీసుకోవడం లేదా అధిష్టానం ఒక పవర్‌ఫుల్ ప్రత్యామ్నాయ వ్యూహకర్తను రంగంలోకి దించడం తప్ప వేరే మార్గం కనిపించదని అంటున్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**బీర్కూర్, ప్రజాజ్యోతి ఆగస్టు 27:** బీర్కూర్ మండల కేంద్రంలోని సన్ రైస్ పాఠశాలలో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు, విద్యార్థుల చేతులకు రాఖీలు కట్టి పరస్పరంబీసీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లునిజాంసాగర్ మండలంలోని బీసీ మహిళలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త అందించింది. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉత్తర్వుల మేరకు 'ఇంటింటికి ఇందిరమ్మ కుట్టు మిషన్' పథకం ద్వారా అర్హత కలిగిన బీసీ మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించనున్నారు. మహిళలు కుట్టు వృత్తి ద్వారా



స్వయం ఉపాధి పొందుతూ ఆర్థికంగా స్వావలంబన సాధించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నారు.

మండలంలోని గ్రామాల్లో అర్హత కలిగిన బీసీ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని దరఖాస్తు చేసుకోని, వచ్చేనెల 15 లోపు ఎంపీడీవో కార్యాలయంలో పత్రాలను అందజేయాలని ఎంపీడీవో శివకృష్ణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో పథకంపై విస్తృతంగా అవగాహన కల్పించి అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని ఆయన కోరారు. రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో భారీ ప్రక్షాళన..

**కర్నూలు :** శ్రీశైలం దేవస్థానంలో వరుస వివాదాల నేపథ్యంలో భారీ ప్రక్షాళన ప్రారంభమైంది. పరిపాలనలో సమర్థత, పారదర్శకత కోసం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు 37 మంది ఉద్యోగులను అంతర్గతంగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పులు దేవస్థానం దైనందిన కార్యకలాపాల్లో మెరుగైన సమన్వయాన్ని తీసుకువస్తాయని అంచనా. నూతన స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని ఆదేశించారు.నంద్యాల జిల్లా శ్రీశైలం దేవస్థానంలో వరుస వివాదాల నేపథ్యంలో భారీ స్థాయిలో అంతర్గత బదిలీల ప్రక్రియ ప్రారంభమైంది. పరిపాలనలో మార్పులు, విధుల నిర్వహణలో సమన్వయం కోసం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు 37 మంది ఉద్యోగులను స్థానికంగా అంతర్గత బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పర్యవేక్షణ స్థాయి అధికారి నుంచి అటెండర్, హెల్పర్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి వరకు వివిధ కేటగిరీలకు చెందిన సిబ్బంది ఈ బదిలీల్లో ఉన్నారు.దేవస్థానం పరిపాలన సౌలభ్యం, విధుల సమర్థవంతమైన నిర్వహణను దృష్టిలో ఉంచుకుని ఈ అంతర్గత బదిలీలు చేపట్టినట్లు ఈఓ శ్రీనివాసరావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను ఇతర విభాగాలు, స్థానాల్లోకి మార్చడంతో పరిపాలనా వ్యవస్థలో కొత్త సమీకరణాలు చోటుచేసుకోనున్నాయి.బదిలీ ఉత్తర్వులు అందిన వెంటనే సంబంధిత ఉద్యోగులు ప్రస్తుతం నిర్వహిస్తున్న విధుల నుంచి రిలీవ్ అయి, ఉత్తర్వుల్లో కేటాయించిన నూతన స్థానాల్లో వెంటనే విధుల్లో చేరాలని ఈఓ స్పష్టం చేశారు. ఉద్యోగుల విధుల మార్పు ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని అధికార యంత్రాంగం ఆదేశించింది.ఇటీవల శ్రీశైలం దేవస్థానంలో పలు అంశాలు వివాదాలకు దారితీసిన నేపథ్యంలో తాజా బదిలీలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, ఈఓ శ్రీనివాసరావు ప్రత్యేక శ్రద్ధతో ఈ బదిలీల ప్రక్రియను నిర్వహించినట్లు ఉద్యోగుల వర్గాల్లో సమాచారం వినిపిస్తోంది. మొత్తంగా 37 మంది ఉద్యోగుల స్థానిక అంతర్గత బదిలీలతో శ్రీశైలం దేవస్థానంలో పరిపాలనా వ్యవస్థలో మార్పులు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ మార్పుల అనంతరం దేవస్థానం రోజువారీ పరిపాలన, ఉద్యోగుల విధుల నిర్వహణలో మరింత సమన్వయం ఏర్పడుతుందా అన్నది వేచి చూడాల్సి ఉంది..!

## జోగిని తలంటిన అధిష్టానం

**విజయవాడ :** మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత జోగి రమేష్ కుటుంబ వివాదం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద చర్చనీయాంశంగా మారింది. కుటుంబ కలహాలను, వైవాహిక సమస్యలను నేరుగా పార్టీ ఆఫీసులో ప్రెస్ మీట్ ద్వారా బయటపెట్టి, దానికి రాజకీయ రంగు పులిమే ప్రయత్నం చేయడంపై వైఎస్సార్‌సీపీ అధిష్ఠానం తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు చెబుతున్నారు. వ్యక్తిగత తప్పులను లేదా కుటుంబ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి పార్టీ ప్లాట్‌ఫామ్‌ను వాడుకోవడం వల్ల వైఎస్సార్‌సీపీ ఇమేజ్ తీవ్రంగా దెబ్బతింటోందని తాడేపల్లి వర్గాలు భావిస్తున్నాయి.వివాదం ముదిరి జోగి రమేష్ కోడలు మేఘన స్వయంగా మీడియా ముందుకు వచ్చి మాట్లాడటంతో ఈ వ్యవహారం మరింత సున్నితంగా మారింది. అత్తారింట్లో తనకు జరిగిన అన్యాయాన్ని, వేధింపులను వివరిస్తూనే.. న్యాయం కోసం సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసినా ఫలితం లేకపోయిందని, జగన్ మోహన్ రెడ్డిని కలవడానికి కూడా అవకాశం దక్కలేదని ఆమె బహిరంగంగా వెల్లడించడం పార్టీకి మింగుడుపడటం లేదు. సమాజంలోనూ, చట్టపరంగానూ ఇలాంటి సున్నితమైన కుటుంబ వ్యవహారాల్లో సాధారణంగా బాధితురాలిగా నిలిచే మహిళల వైపే ప్రజా సానుభూతి ఎక్కువగా ఉంటుంది. పైగా, బయటపడిన వీడియోలు కొన్నే, అసలు ఆధారాలు ఇంకా చాలా ఉన్నాయి అని మేఘన హెచ్చరించడంతో ఇది పార్టీకి మరింత డ్యామేజ్ తెచ్చిపెడుతుందనే భయం వైఎస్సార్‌సీపీలో మొదలైంది.ఆరోగ్యపరమైన, వైవాహికపరమైన వైఫల్యాలు తెలిసి కూడా పెళ్లి చేసి జీవితాన్ని నాశనం చేశారనే ఆరోపణలతో పాటు, మత విశ్వాసాలు, కట్న వేధింపుల వ్యవహారాలను కూడా బయటకు లాగడం వల్ల ప్రతిపక్షాలకు మంచి రాజకీయ అస్త్రం దొరికినట్లయింది. ఓవైపు జగన్ సహా పార్టీ కీలక నేతల పేర్లను ఈ వివాదంలోకి లాగడం, మరోవైపు మతపరమైన అంశాలు ప్రజల్లోకి వెళ్లడం పార్టీ సాంప్రదాయ ఓటు బ్యాంకుపై ప్రతికూల ప్రభావం చూపుతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. అందుకే జోగి తీరుపై జగన్ అసహనంతో ఉన్నట్లుగా చెబుతున్నారు.ఈ పరిణామాలన్నింటినీ తీవ్రంగా పరిగణించిన వైఎస్సార్‌సీపీ నాయకత్వం.. జోగి రమేష్‌ను హెచ్చరించినట్లు సమాచారం. వ్యక్తిగత లే, కుటుంబ సంక్షోభాలకు వైఎస్సార్‌సీపీకి చుట్టవద్దని న, పార్టీ పేరును ఈ వ్యవహారంలోకి లాగవద్దని తాడేపల్లి ప్యాలెస్ నుంచి కఠిన ఆదేశాలు వెళ్లినట్లు రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. లీగల్‌గానూ, వ్యక్తిగతంగానూ తేల్చుకోవాల్సిన సమస్యలను రాజకీయంగా మార్చవద్దని చెప్పినట్లుగా తెలుస్తోంది. వీలైనంత త్వరగా వివాదాన్ని ముగించుకోవాలని ఆదేశించినట్లుగా చెబుతున్నారు

## ఉత్తరాంధ్రలో రియల్ జోరు

**విశాఖపట్టణం :** ఉత్తరాంధ్ర పారిశ్రామిక కేంద్రమైన శ్రీకాకుళం జిల్లా పరిధిలోని పైడిభీమవరం, ఎచ్చెర్ల బెల్ట్‌లో స్థిరాస్తి వ్యాపారం మళ్లీ వేగం పుంజుకుంది. జాతీయ రహదారి అనుసంధానంతో ఉన్న ఈ కారిడార్‌లో ఫార్మా రంగానికి చెందిన ప్రముఖ కంపెనీల విస్తరణ పనులు ఊపందుకోవడంతో నివాస స్థలాలకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. పారిశ్రామిక వేత్తలు, కంపెనీల ఉద్యోగులతో పాటు స్థానిక ఇన్వెస్టర్లు ఈ ప్రాంతాల్లో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతుండటంతో లేఅవుట్ల నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయి.పైడిభీమవరం పారిశ్రామిక రంగానికి గుండెకాయ లాంటిది కావడంతో అక్కడ పనిచేస్తున్న వేలాది మంది ఉద్యోగులు, టెక్నీషియన్లకు శాశ్వత నివాసాలు కల్పించే దిశగా ప్రైవేట్ రియల్ ఎస్టేట్ సంస్థలు సరికొత్త వెంచర్లను అందుబాటులోకి తెస్తున్నాయి. వీటికి తోడు ఎచ్చెర్ల పరిసర ప్రాంతాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విశ్వవిద్యాలయంతో పాటు పలు ఇంజనీరింగ్, పాలిటెక్నిక్ కళాశాలలు కొలువై ఉండటంతో ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ అండ్ ఇండస్ట్రియల్ హబ్‌గా రూపాంతరం చెందింది. ఈ విద్యా, పారిశ్రామిక వాతావరణమే ఇక్కడ హౌసింగ్ లేఅవుట్ల విక్రయాలు

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967